




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...

- పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'
- ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'
- 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

➢ 2వ పేజిలో..


SATURDAY 23RD MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 66 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 23 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 66 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## పెరుగుతున్న ఎండల తీవ్రత

- వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి

2

## వివాదంగా త్రిభాషా విధానం



- మూడు భాషలు తప్పనిసరి చేయడంపై సవాల్
- సుప్రీంలో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు

న్యూఢిల్లీ,మే22 సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరపున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం

➢ మిగతా 2వ పేజిలో..

## 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

- అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్
- అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్,మే22 :నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్.. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా

➢ మిగతా 2వ పేజిలో..




## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్,మే22 తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని,

➢ మిగతా 2వ పేజిలో..

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం
- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




హైదరాబాద్,మే22 సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్,,÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,,÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో

➢ మిగతా 2వ పేజిలో..

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

- మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా
- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా
- ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,మే22 రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవిం చడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్

➢ మిగతా 2వ పేజిలో..

## అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి..

- లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,మే22 రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా

➢ మిగతా 2వ పేజిలో..




## భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

- భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,మే22 కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నం పెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

➢ మిగతా 2వ పేజిలో..

# భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

➢ మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80? కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

➢ మొదటి పేజి తరువాయి

ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్ధక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

### వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి

వరంగల్,మే22: తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

## వివాదంగా త్రిభాషా విధానం

➢ మొదటి పేజి తరువాయి

విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు. జాతీయ విద్యా విధానం (ఔఇఖ) సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను అందులో రెండు భారతీయ భాషలను చదవాలనే నిబంధనను తీసుకు వచ్చింది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

## 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

➢ మొదటి పేజి తరువాయి

నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప వెల్లడించారు. శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్స్ యూరాలజీ విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను బీరప్ప అభినందించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్ఎ÷–లాంట్లు, రీ–ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యూరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం.నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మళ్లీ మళ్లీ నిరూపిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించి, పేదలకు ఉచితంగా అత్యాధునిక, ఖరీదైన వైద్య సేవలు అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవల గాంధీ హాస్పిటల్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అలాగే, సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్‌లో కూడా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను సైతం అందుబాటులోకి తీసుకొస్తు న్నామని మంత్రి వెల్లడించారు. దీంతో ప్రభుత్వ రంగంలోనే అత్యాధునిక అవయవ మార్పిడి సేవలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వస్తాయన్నారు.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి..

➢ మొదటి పేజి తరువాయి

సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026–27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...

హైదరాబాద్,మే22 డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్÷నాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ–డ్జి÷న్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళు న్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిఎ÷–టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం÷నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం–అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత,

బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు.

ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు.

హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# అంజయ్య నగర్ లో హోటల్లో ఫుడ్ పాయిజన్

- అన్నపూర్ణ హోటల్‌లో భోజనం చేసిన ఐదుగురు వ్యక్తులకు ఫుడ్ పాయిజనింగ్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి మే 23: అంజయ్యనగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో ఉన్న మంది కింగ్ పక్కన ఉన్న అన్నపూర్ణ హోటల్‌లో భోజనం చేసిన ఐదుగురు వ్యక్తులకు తీవ్ర ఫుడ్ పాయిజనింగ్‌కు గురై విపరీతమైన వాంతులు, అస్వస్థత కలగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాడైపోయిన చికెన్, గడువు ముగిసిన ఆహార పదార్థాలు ఉపయోగించడం వల్ల ఇలాంటి దారుణ సంఘటనలు చోటుచేసుకుంటున్నాని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఇటువంటి హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అలాగే అంజయ్యనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లలో కూడా ప్రత్యేక ఫుడ్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, నాణ్యతలేని గడువు ముగిసిన ఆహార పదార్థాలు వాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ , అంజయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ నరసింహసాగర్, ఆంధ్ర శీను, కృష్ణ సాగర్, రవి సాగర్, సీతారాం సాగర్, వేలాద్రి, రాజు, తిరుపతయ్య సాగర్, గణేష్, రోహిత్ బస్తీ వాసులు కోరారు.

## భర్త అనారోగ్యంతో మనస్తాపం... మహిళ ఆత్మహత్య



ఎ ా న ు వ ు క ొ ం డ జిల్లా/భీమదేవరపల్లి/మే 22/అక్షరం న్యూస్–:

హనుమకొండ జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన వడ్డేపల్లి లక్ష్మి (55) అనే మహిళ కుటుంబ పరిస్థితులు, భర్త అనారోగ్యంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదాన్ని నింపింది. ముల్కనూర్‌పోలీసుల వివరాల ప్రకారం..ముత్తారం గ్రామానికి చెందిన వడ్డేపల్లి లక్ష్మి తన భర్త వడ్డేపల్లి శాంతయ్యతో కలిసి కొంతకాలంగా హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతంలో నివాసముంటోంది. కాగా శాంతయ్య అనారోగ్యానికి గురికావడంతో పలుచోట్ల ఆస్పత్రుల్లో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో లక్ష్మి తీవ్ర ఆందోళన, మనస్తాపానికి లోనైనట్లు తెలిసింది.ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి స్వగ్రామమైన ముత్తారంకు వచ్చిన లక్ష్మి, గురువారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.మృతురాలి భర్త వడ్డేపల్లి శాంతయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యుత్ షాక్‌తో ఏడు ఎకరాల వరి గడ్డి 200 బస్తాల వడ్లు దగ్ధం

- రూ.2 లక్షల నష్టం... ప్రభుత్వం ఆదుకోవాలంటూ కౌలు రైతు ఆవేదన..



వ ా న ు వ ు క ొ ం డ జిల్లా/భీమదేవరపల్లి/మే 22/అక్షరం న్యూస్–:

హనుమకొండ జిల్లా భీ వ ు దే వ ర ప ల్లి మండలం వంగర గ్రామంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదం ఓ కౌలు రైతును తీవ్రంగా నష్టపరిచింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చిన నిప్పురవ్వలతో చెలరేగిన మంటల్లో ఏడు ఎకరాలకు చెందిన ఎండు వరి గడ్డి, సుమారు 200 బస్తాల మేల్ సీడ్ వడ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో తనకు సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధిత రైతు కొండబత్తిని నారాయణ ఆవేదన వ్యక్తం చేశాడు.గ్రామానికి చెందిన నారాయణ కౌలుకు తీసుకున్న ఏడు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు. ఇటీవల మేల్, ఫిమేల్ సీడ్ వరి పంట కోత పూర్తయ్యింది. ఫిమేల్ సీడ్ వడ్లను విక్రయించగా, మేల్ సీడ్ వడ్లను పొలం పక్కనే కుప్పలుగా నిల్వ ఉంచాడు. అదే సమయంలో పొలం సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఒక్కసారిగా నిప్పురవ్వలు చిమ్మి ఎండిన వరి గడ్డిపై పడటంతో మంటలు చెలరేగాయి. మండుతున్న ఎండలు, గాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించి భారీ నష్టం సంభవించింది.సమాచారం అందుకున్న వంగర ఎస్సై దివ్య, గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో పాటు, ఫైర్ ఇంజన్ వచ్చేలోపు స్థానికులతో కలిసి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. అయితే అప్పటికే వరి గడ్డి, వడ్ల కుప్పలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.అప్పులు చేసి పెట్టుబడి పెట్టి ఎంతో కష్టపడి పంట పండించాను. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చిన నిప్పురవ్వలతో నా కష్టం అంతా బూడిదైంది. ఇప్పుడు పూర్తిగా రోడ్డున పడ్డాను. ప్రభుత్వం స్పందించి నన్ను ఆదుకోవాలి అంటూ బాధిత రైతు నారాయణ కన్నీరుమున్నీరయ్యాడు.ఈ సందర్భంగా ఎస్సై దివ్య, సర్పంచ్ సృజన రమేష్ మాట్లాడుతూ కౌలు రైతుకు జరిగిన నష్టం అత్యంత బాధాకరమని తెలిపారు. ఘటనను ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితుడికి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు సవరించాలి

- నాంసాని శంకర్ డిమాండ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 22: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను సవరించాలని రామగుండం ఏరియా ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన కొత్త వేతనాలు కార్మికుల ఆశలను నెరవేర్చలేదని ఆయన విమర్శించారు.శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కార్మిక శాఖ పరిధిలోని షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్లకు కనీస వేతనాల పెంపును ప్రకటించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాదాపు 14 సంవత్సరాల తరువాత రాష్ట్రంలో కనీస వేతనాలు సవరించడం సానుకూల చర్యేనని అన్నారు. జూన్ 1, 2026 నుంచి అమలు కానున్న ఈ నిర్ణయంతో కోటి 25 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం వెల్లడించిందన్నారు.అయితే, పెరిగిన ధరలు, జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోలేదని శంకర్ విమర్శించారు. కనీస వేతనాల పెంపు కోసం క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసి, దేశానికే ఆదర్శంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం అశాస్త్రీయంగా వేతనాలు నిర్ణయించారని ఆరోపించారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం అన్‌స్కిల్డ్ వర్కర్‌కు రూ.16,000, సెమీస్కిల్డ్ వర్కర్‌కు రూ.17,000, స్కిల్డ్ వర్కర్‌కు రూ.18,500, హైస్కిల్డ్ వర్కర్‌కు రూ.20,000 వేతనాలు నిర్ణయించినట్లు తెలిపారు. అయితే అన్‌స్కిల్డ్ వర్కర్ మినహా మిగతా వర్గాలకు ఇప్పటికే బేసిక్, కరువుభత్యం కలిపి వస్తున్న జీతాలతో పోలిస్తే పెద్దగా పెరుగుదల లేదని అన్నారు.కనీస వేతనాల పెంపులో ప్రభుత్వం కరువుభత్యం (డీఏ) అంశాన్ని ప్రస్తావించకపోవడం కార్మికుల్లో ఆందోళన కలిగిస్తోందని శంకర్ పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు గౌరవప్రదమైన జీవనం సాగించేలా కనీస వేతనాలను మళ్లీ సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలుగా ఎంపికైన సంధ్యారాణికి సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ప్రముఖ బిజెపి నాయకురాలు శ్రీమతి కందుల సంధ్యారాణి ని జనగామ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కందుల సంధ్యారాణి గారు ప్రజా సేవలో ఎన్నో సంవత్సరాలుగా విశేష కృషి చేస్తూ ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆమె ఎంపీటీసీగా, ఎంపీపీగా, రెండుసార్లు జెడ్పీటీసీగా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఆమె సేవలను గుర్తించిన బిజెపి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుల బాధ్యతలను అప్పగించడం హర్షణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో జనగామ మండల కమిటి సీనీయర్ నాయకులు తడగొండ నరసయ్య,మాజీ మండల ఆద్యక్షులు కోడూరి రమేశ్,ఇరుగురాల శివకుమార్ – శారద, అంకరి భరత్,బియ్యాల మహేందర్,మీస వికాస్,గుండబోయిన ప్రుధ్వీరాజ్, ఆకునూరి రమెష్– తిరుమల, జనగామ సాగర్,కొట్టే నరేష్,గురువయ్య,బుంగ మహెష్, తిరుపతి,తదితరులు మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేటి తరానికి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు స్ఫూర్తిదాయకమని రామగుండం నగర మేయర్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి భాగ్యరెడ్డి వర్మ చేసిన చిరస్మరణీయమైన సేవలను ఎప్పుడూ గుర్తుంచుకొని ఆయనను ఆదర్శంగా తీసుకొని అందరం కలిసి పని చేద్దామని అన్నారు. దళితుల కోసం, ముఖ్యంగా బాలికల చదువు కోసం 26 తెలుగు మీడియం పాఠశాలలను స్థాపించి , సమాజంలో నెలకొన్న అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసి నాటి సమాజంలో ఉన్న జోగిని, దేవదాసి వ్యవస్థలకు వ్యతిరేకంగా ఉద్యమించి, బాల్య వివాహాలు, మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించిన మహానీయుడని అన్నారు. దళితులు ఆది హిందువులు అని ప్రకటించి వారిలో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించడంతో పాటు ఆయన చేసిన నిరంతర కృషి ఫలితంగానే 1931 జనాభా లెక్కల్లో నిజాం ప్రభుత్వం దళితులను 'ఆది హిందువులు'గా నమోదు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ . ఇ . గురువీర , కార్పొరేటర్లు కొలని కవిత , ధూళికట్ట సతీష్ , షేక్ బాబు మియా , చిదురాల నాగరాజు , నాయకులు బొంతల రాజేష్ , మారెల్లి రాజిరెడ్డి , ఆసిఫ్ పాషా, కాశీపెల్లి సతీష్ , టి పి ఎస్ నవీన్ ,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ నగర పాలక , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి టౌన్షిప్ లో స్వచ్ఛత పక్షోత్సవాలు ప్రారంభం



జ్యోతి నగర్, ఎన్టిపిసి, మే 22, పెద్దపల్లి జిల్లా, అక్షరం న్యూస్:

ఎన్టిపిసి రామగుండం ు తెలంగాణలో స్వచ్ఛత పక్షవాడాను ఘనంగా ప్రారంభిస్తూ టౌన్‌షిప్‌లో నిర్వహించిన ప్రభాత్ ఫేరీ కార్యక్రమం పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమాన్ని ఈడీ (ఆర్ ు టీ) చందన్ కుమార్ సామంత మరియు దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సామంత ప్రారంభించారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల సంస్థ కట్టుబాటును వారి పాల్గొనడం మరింత స్పష్టంచేసింది.ప్రభాత్ ఫేరీలో జనరల్ మేనేజర్లు, దీప్తి మహిళా సమితి సభ్యులు, ఎన్టిపిసి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, స్వచ్ఛతకు సంబంధించిన నినాదాలు చేస్తూ టౌన్‌షిప్ అంతటా పరిశుభ్రత సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ బాలికలు నిలిచారు. వారి ఉత్సాహం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతాభావం ర్యాలీకి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో వారు చురుకుగా పాల్గొని యువతలో నాయకత్వ లక్షణాలను ప్రతిబింబించారు.ఈ ప్రభాత్ ఫేరీతో స్వచ్ఛత పక్షవాడా కార్యక్రమాలకు శుభారంభం లభించిందని, పరిశుభ్రతను ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగాలని ఎన్టిపిసి రామగుండం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ బి ఎం స్ కార్యదర్శి సాగర్ రాజు సత్యనారాయణ రెడ్డి ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని గోపాలరావు సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నేత్రాలు దానం, పార్థివ దేహం మెడికల్ కాలేజీకి దానం

- సేవతో సాగిన జీవితం... దానంతో ముగిసిన మహోన్నత ప్రయాణం
- మరణానంతరం కూడా మానవత్వం చాటిన భారతి కుటుంబం




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

బతికున్నంత కాలంకుటుంబానికి అండగా నిలిచిన ఓ తల్లి... మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే మహోన్నత ఆలోచనతో తన నేత్రాలు, శరీరాన్ని దానం చేసి చిరస్థాయిగా నిలిచిపోయింది. కరీంనగర్ మాణికేశ్వర్ నగర్‌కు చెందిన చర్లపల్లి భారతి చివరి కోరిక మేరకు కుటుంబ సభ్యులు నేత్రదానం, శరీరదానం చేయడంతో మానవత్వం మరోసారి పరిమళించింది.అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో గురువారం కన్నుమూసిన భారతికి, అమ్మ ఐ ఆర్గాన్ బాడీ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గంజి ఈశ్వర్ లింగం ఆధ్వర్యంలో, వాసన్ ఐ బ్యాంక్ సహకారంతో నేత్రదానం నిర్వహించారు. అనంతరం శుక్రవారం సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో భారతి పార్థివ దేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు దానం చేశారు."మరణానంతరం మట్టిలో కలిసిపోయే శరీరం సమాజానికి ఉపయోగపడాలి" అన్న భారతి ఆలోచనను గౌరవిస్తూ కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం పలువురిని కదిలించింది. కుటుంబ సభ్యులు చర్లపల్లి కుమారస్వామి -- వనజ, శ్రీధర్ -- నాగరాణి, విజయలక్ష్మి -- రాజయ్య, అరుణ -- శ్రీనివాస్‌ల సేవాభావాన్ని ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్, ఉపాధ్యాయ సంఘం నాయకులు వీరగోని పెంటయ్య, బుర్ర తిరుపతి, బూర్ల వెంకటేశ్వర్లు, యుగంధర్, కందుకూరి అంజయ్య, యన్. రామయ్య, కె. తిరుపతి, డి. శంకరయ్య, వి. దేవేందర్, బసవేశ్వర్, కె. రాజమల్లు, జి. కిషోర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రాజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ ప్రసాద్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు యన్. కనకయ్య, రాజకనకయ్య, లక్ష్మి తదితరులు భారతి పార్థివ దేహానికి నివాళులర్పించి, సమాజానికి ఆదర్శంగా నిలిచిన కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్లు కుటుంబ సభ్యుల సేవాభావాన్ని ప్రశంసించారు.

## ధాన్యం కొనుగోలు జాప్యంపై బీజేపీ నాయకులు ఆగ్రహం

- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు..
- రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలి..మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 22/అక్షరం న్యూస్–:
ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గురువారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని, తరుగు,తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా పూర్తి స్థాయిలో ధాన్యం స్వీకరించాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సరిపడా లారీలు, హమాలీలు, తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు కొనసాగితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.ఇప్పటికే ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు నెలలు గడిచినా ఇప్పటివరకు డబ్బులు వారి ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, సర్పంచులు మాచర్ల కుమారస్వామి, సిద్ధమల్ల రమారమేష్, జిల్లా నాయకులు దొంగల వేణు, గుండెల్ని సదానందం, పోడేటి బిక్షపతి, ముద్దసాని వీరన్న, బొల్లంపల్లి శ్యామ్, గద్ద రాజేందర్, బొజ్జపురి పృథ్వీరాజ్, అయిత సాయితేజ, పయ్యావుల రాజు, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన, విక్రయించినా కఠిన చర్యలు

- సుల్తానాబాద్ సీ.ఐ రంజిత్ రావు.
- బస్టాండు, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలను డాగ్స్ స్క్వాడ్ తో తనిఖీలు.



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) మే 22, అక్షరం న్యూస్.
ఈరోజు సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలలో తోపాటు రద్దీగా ఉండే ప్రదేశాలలో నార్కోటిక్ బృందం సుల్తానాబాద్ పోలీసులు సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ డాగ్ స్కాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించిన అనంతరం సీఐ మాట్లాడుతూ, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు సేవించిన విక్రయించిన రవాణా చేపట్టిన తీవ్ర పరిణామాలు ఉంటాయని వాటిని ఎవరు సేవించవద్దని వాటికి దూరంగా ఉండాలని కాదని ఎవరైనా విక్రయించిన సేవించిన వివిధ పరీక్షల ద్వారా వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఎట్టి పరిస్థితిలో ఎవరిని ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. రైస్ మిల్లు ఇటుక బట్టి యజమానులు వ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎవరైనా గంజాయి మొక్కలను పెంచితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణానికి సహకరించాలని కోరారు. తనిఖీలలో ఎస్సై చంద్రకుమార్,అదనపు ఎస్సై అశోక్ రెడ్డి, నార్కోటిక్, డాగ్ స్క్వాడ్ బృందం తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పీఎంయువై ఎల్ పిజి వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలి


ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నాగేందర్ పాటిల్




సంగారెడ్డి జిల్లా /మనూర్ /మే 22/అక్షరం న్యూస్ :మండలకేంద్రమైన మనూర్ ఇండి యన్ గ్యాస్ లబ్ధిదారులు ఈ కేవైసీ తప్పని సరిగా చేసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకు లు నాగేందర్ పాటిల్ అన్నారు. శుక్రవారం అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ ఇండియ న్ గ్యాస్ పొందేలబ్ధిదారులు బుకింగ్ కోసం ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. లేనియెడల బుకింగ్ కాదని తెలిపారు. ఇం డియన్ గ్యాస్ లబ్ధిదారులునేటి నుండి31 వ తేదీ వరకు ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేసు కోవాలని తెలిపారు. ఈ కేవైసీ చేసుకోవడం వల్ల మీ ఎల్పిజి సేవలకు ఆటంకం లేకుం డా కొనసాగుతాయని ప్రభుత్వ నియమా లకు అనుగుణంగాఉంటాయని తెలిపారు. భవిష్యత్తులో మెరుగైన సేవలు లభిస్తాయి అని తెలిపారు మీ ఎల్పిజి సేవలు నిరంత రం కొనసాగాలంటే వెంటనే ఈకేవైసీ చేసు కోవాలని తెలిపారుఈ కేవైసీ చేసుకోవడా నికి ఉదయం 9:30 నుండి సాయంత్రం 5 వరకు వచ్చి చేసుకోవచ్చని తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు అశాస్త్రీయం

- అసంఘటిత కార్మికులకు న్యాయంగా మరి కొంతమందికి అన్యాయంగా వేతన సవరణ
- శ్రమశక్తి గ్రహీత, ఐ ఎన్ టి యు సి నేత కార్యదర్శి దేవసాని బిక్షపతి ఆవేదన



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనాల కన్నా ఆయా షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లలోకి వచ్చే సంస్థ లో పని చేస్తున్నకార్మికులకు యాజమాన్యాలు ఎక్కువ వేతనా లనే చెల్లిస్తున్నాయని,ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు అశాస్త్రీయంగా ఉన్నాయని ఐ ఎన్ టి యు సి ఏపీ తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి దేవసాని బిక్షపతి అన్నారు. హైదరాబాదులో గురువారం జరిగిన సబ్ కమిటీ సమావేశం నిర్ణయం మేరకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్రులు శ్రీధర్ బాబు వివేక్ వెంకటస్వామి లేబర్ అధికారులు మినిమం వేజెస్ సంఘాలు నిర్ణయించిన సంవత్సర మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లలో నుండి తక్కువ శాతం మంది కార్మికులు పనిచేసేటటువంటి 39 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లలోని కార్మికులకు కొంతమేర ఉపశమనం కలిగిస్తు న్నప్పటికీ,ఎక్కువ సంఖ్య లో కార్మికులు పనిచేసే 34 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లకు ప్రస్తుతం పొందుతున్న వేతనాలకన్నా తక్కువ చేసి ప్రకటించడం వలన అట్టి వేతనాలు 1991 నాటి సుప్రీం కోర్ట్ తీర్పుకు,తెలంగాణ హైకోర్టు ప్రొ. చీఫ్. 34997 ఆఫ్ 2022 లో 25-10-2024 నాడు ఇచ్చిన తీర్పుకు,భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 43 కు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా నిర్ణయించి ప్రకటించారని బిక్షపతి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2021 జూన్ నెలలో ఇచ్చిన ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లలైన జీవో నెంబర్ 21 సెక్యూరిటీ సర్వీసెస్ అను షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ ను,
జీవో నెంబర్ 22 కంస్ట్రక్షన్ ఆర్ మెయింటెనెన్స్ ఆఫ్ రోడ్స్ అండ్ బిల్డింగ్ ఆపరేషన్ షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ ను,జీవో 23 స్టోన్ బ్రేకింగ్ అండ్ క్రషింగ్ షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ ను,జీవో 24 కంస్ట్రక్షన్ ఆఫ్ ప్రాజెక్ట్స్ ఇంక్లూడింగ్ డ్యామ్స్ అండ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్,జీవో 25 ప్రైవేట్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ల ను గెజిట్ లో ప్రచురించి వెంటనే అమలులోకి తీసుకు రావాలని అన్నారుఅలాగే 2021 లో ఇచ్చిన ఐదు జీవోలలో వేతనాల నిర్ణయానికి అనుసరించిన పద్ధతి ప్రకారం మిగతా 68 షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ల అన్నింటిలో కూడా వేతనాలను సవరించి వెంటనే గెజిట్ లో ప్రచురించి అమలు లోకి తీసుకు రావాలని రాష్ట్రం లోని 1 కోటి 27 లక్షల మంది అసంఘటిత కార్మికుల రాజ్యాంగ పరమైన హక్కును కాపాడాల న్నారు.రాష్ట్రంలోని శ్రామిక వర్గా నికి కూడా అండగా నిలిచే ఒక ఆదర్శప్రాయమైన ప్రభుత్వంగా దేశంలో నిలవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మంటలు కాదు... భవిష్యత్తు కాలిపోతోంది..

- రైతులకు కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి భావోద్వేగ విజ్ఞప్తి..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ మే 22/అక్షరం న్యూస్–:
పొలాల్లో మంటలు పెట్టేది కేవలం ఎండిపోయిన పంట అవశేషాలకు కాదు... మన భవిష్యత్తుకే అంటూ రైతుల మనసులను కదిలించే భావోద్వేగ విజ్ఞప్తి చేశారు కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి. మండుటెండలు, వడగాలులతో అల్లాడుతున్న ఈ కాలంలో రైతులు పంట అవశేషాలను కాల్చడం వల్ల ఏర్పడుతున్న అగ్నిప్రమాదాలు ప్రకృతి, పశు పక్షులు, రైతుల ఆస్తులతో పాటు గ్రామాల భద్రతకూ ముప్పుగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఇటీవల ఆరెపల్లి, గుంటూరుపల్లి, శంభునిపల్లి, బావుపేట గ్రామాల శివార్లలో చెలరేగిన భారీ అగ్నిప్రమాదాలు స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేశాయి. వందల ఎకరాల్లో వ్యాపించిన మంటలు గ్రామాల వరకూ చేరుకునే పరిస్థితి నెలకొనగా, ఒక ట్రక్కు పూర్తిగా దగ్ధమైంది. మంటలను అదుపు చేయడానికి చిన్నారులు సైతం బిందెలు, లోటాలు, ముంతలతో నీళ్లు మోసుకొచ్చి సహాయపడిన దృశ్యాలు ప్రతి ఒక్కరినీ కలచివేశాయి.

### రాత్రంతా మంటలతో పోరాడాం...

ఈ ఘటనలపై స్పందించిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి స్వయంగా రాత్రి 10:30 గంటల సమయంలో సిబ్బంది. రైతులతో కలిసి పొలాల్లోకి వెళ్లి మంటలు ఆర్పేందుకు శ్రమించారు.చీకట్లో ఎక్కడ బావులున్నాయో, ఎక్కడ గుంతలున్నాయో తెలియని పరిస్థితుల్లో పొగ, వేడి మధ్య రాత్రంతా మంటలతో పోరాడాం అని ఆయన తెలిపారు.అగ్నిప్రమాదాల కారణంగా మూగజీవాలు, సూక్ష్మజీవులు, రైతుల మోటార్లు, గుడిసెలు, విలువైన ఆస్తులు, పచ్చని చెట్లు బూడిదవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు.మన తండ్రులు, తాతలు ఎంతో ప్రేమగా నాటిన చెట్లు మన కళ్లముందే కాలిపోతుంటే హృదయం తట్టుకోలేకపోయింది. అంటూ భావోద్వేగానికి గురయ్యానని పేర్కొన్నారు.

### మంటలు పెట్టే అలవాటు మానుకోవాలి..

పంట అవశేషాలను కాల్చే పద్ధతిని రైతులు వెంటనే మానుకోవాలని ఏసీపీ పిలుపునిచ్చారు. గతంలో గ్రామాల్లో చల్లదనం, స్వచ్ఛమైన గాలి ఉండేదని, ఇప్పుడు అవన్నీ కరువుకావడానికి ప్రధాన కారణాల్లో పొలాల్లో మంటలు పెట్టడమూ ఒకటని అన్నారు.మంటలు వ్యాపిస్తే ఫైర్ ఇంజన్లు కూడా పొలాల్లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆయన వివరించారు. హార్వెస్టర్ డ్రైవర్లు పంటను కిందివరకు కోయాలని సూచించిన ఆయన ఇకపై మంటలు పెట్టను... పెట్టనివ్వను అని ప్రతి రైతు తన ఇష్టదైవంపై ఒట్టు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రకృతిని కాపాడటం అందరి బాధ్యత..


భూమిపై జీవించే ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏసీపీ పేర్కొన్నారు.
ఇక చాలు... మంటలు పెట్టే సంస్కృతికి చరమగీతం పాడుదాం అంటూ ఆయన కోరారు. గ్రామాల్లో మంటల బారిన పడుతున్న ప్రకృతి సంపదను కాపాడేందుకు రైతులు చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి కోరారు.

## ఆత్మ బీఎఫ్ఏసీ చైర్మన్ గా కొండం రాజిరెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -22(అక్షరం న్యూస్ )
వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు రైతులకు వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సలహాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వంఆత్మ -- ఏటీఎంఏ (అగ్రికల్చరల్ టెక్నికల్ మేనేజ్ మెంట్ ఏజన్సీ) పరిధిలో పనిచేసే బీఎఫ్ఏసీ (బ్లాక్ లెవెల్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ) బ్లాక్ స్థాయి రైతు సలహా కమిటీ (2026 -- 2027) ని చైర్మన్ తో సహా మరో 24 మందిని నామినేట్ చేసారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆత్మ బీఎఫ్ఏసీ చైర్మన్ గా కొండం రాజిరెడ్డినియమితులు అయ్యారు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డీ సూచనల మేరకు రాజన్న సిరిసిల్ల నియోజక వర్గంలోని 7 మండలాల నుండి ఐదుగురు,ఏడుగురు, ముగ్గురు రైతులు చొప్పున 24 మందితో కమిటీని నామినేట్ చేసి,చైర్మన్ గా ముస్తాబాద్ మండలంనామపూర్ గ్రామానికి చెందిన సాగు చేసే రైతు కొండం రాజిరెడ్డి ఎంపిక చేసారు. ఈ కమిటీలో 24 మందిలో 20 మంది పురుషులకు,4 మంది మహిళా రైతులకు చోటు కల్పించారు. సామాజిక వర్గాల వారీగా 8 మందికి ఓసీ లు,మరో 11 మంది బీసీలు,ఇద్దరు గిరిజనులు,ముగ్గురు ఎస్సీ రైతులు కు స్థానం దక్కింది.సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతూ జిల్లా స్థాయి పదవులు చేపట్టారు తనకు ఈ బాధ్యత అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు రైతుల ఆర్థికాభివృద్ధి చెందేందుకు ఈ కమిటీ ప్రణాళికలు రూపొందిస్తుంది. అని తెలిపారు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు నామపూర్ గ్రామం లో నూతనంగా నియామకం ఐనా రాజిరెడ్డి ని గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానించారు.

## లింగగూడెం గ్రామంలో తీవ్ర విషాదం.. వడదెబ్బతో వృద్ధుడు మృతి!



భద్రాద్రి కోత్తగూడెం జిల్లా/ గుండాల/ మే22(అక్షరం న్యూస్ )
భద్రాద్రికోత్తగూడెం జిల్లా గుండాల మండలం లింగగూడెం గ్రామానికి చెందిన జనగం రాంబాబు (40) వడదెబ్బ తగిలి మరణించినట్లు స్థానికులు తెలిపారు. ఉదయం ఆటో నడుపుతూ వెళ్లిన రాంబాబు అక్కడ తీవ్ర అవస్థకు గురికాగా గమనించిన వారు ఇంటి ఇంట్లో వడదెబ్బ తో ఈరోజు తెల్లవారుజామున మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## సహాయ నిధి చెక్కుల పంపిణీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -22(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండలం నామాపూర్గ్రామానికి చెందిన రఫియా బేగం రు 60,000 వేల రూపాయలు జంగిటి సారవ్వ కు రు.29,000 వేల రూపాయలు సల్కం మారుతి కి రు. 26,000 వేలు ,చర్ల కొమరయ్య కు రు.38,000 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేయించుకోలేని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుంది అని అన్నారు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ముస్తాబాద్ ,మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి , గ్రామ సర్పంచ్ మదాసు అనిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ గన్నే భాను రెడ్డి లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ..కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మదాసు అనిల్, సిరిసిల్ల ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి, దికొండ దశరథం,వెలుముల చంద్ర రెడ్డి , కొట్టూరి నవీన్,పోతారం వంశీ, డాకూరి మహేందర్,గూడ రామ్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -22(అక్షరం న్యూస్ )

రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ముస్తాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారిని కె. అనూష శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు ముస్తాబాద్, పోతుగల్ సహకార సంఘం కార్యాలయాలలో రెండిటిలో కలిపి 1000బ్యాగ్ లు ఉన్నాయి అని,ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ.4905 ఉండగా, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా, రైతు రూ. 2452.50 రూపాయలు చెల్లించాలన్నారు. జీలుగ విత్తనాలు చల్లి పూత దశలో కలియదున్నడం వల్ల భూసారం పెంపొందించుకోవడం, తో పాటు ఎకరానికి 8 నుండి 10 టన్నుల పచ్చిరొట్ట ద్వారా 42- 50 కిలోల నత్రజని భూమికి అందుతుంది అని తెలిపారు మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం, జిరాక్స్,రైతు వేదిక లో సంబధిత విస్తీర్ణ అధికారులు సంప్రదించాలని రైతులను కోరారు.విత్తనాలు తీసుకోవాలని కోరారు. నేటి నుండి జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## వేతన జీవో పెంపుదల పట్ల ఐ ఎన్ టి యు సి సీఎం, మంత్రులకు పాలాభిషేకం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం లోని ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ వద్ద ఐఎన్టియుసి నేషనల్ సెక్రెటరీ బాబర్ సలీం పాషా సూచనల మేరకు శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి సహా మంత్రులకు పాలాభిషేకం చేశారు. పెద్దపల్లి ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు భూమల్ల చందర్ ఆధ్వర్యంలో తెలంగాణ పరిశ్రమల్లో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలను మూడు జోన్లుగా మరియు నాలుగు క్లస్టర్లుగా విభజించి 16 వేల రూపాయల నుంచి 20 వేల వరకు వేతన సవరణ చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్దపల్లి జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి గారికి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు కి ఐఎన్టియుసి నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ సంజీవరెడ్డి కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నీరటి శంకర్ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ గోపాల్ రావు ఈదునూరు శంకర్ జగన్ మధు కాంట్రాక్టుకార్మికులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యకు "స్టేట్ ట్రీ కాస్ సి ఎం ఆర్ సెట్ చేయూత

- **10కంప్యూటర్లు అందచేత**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -22(అక్షరం న్యూస్ )

నిరుపేద విద్యార్థులు చదువుకునే ఆలయాలు ప్రభుత్వ పాఠశాలలు.. సర్కార్ బడులు బలోపేతమైతే ఎంతోమంది పిల్లల భవిష్యత్ మారుతుందని, వారికి అండగా నిలవాలని సంకల్పించారు.ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన కరెడ్ల రమ్య అన?క్ రెడ్డి కుమారుడు కరెడ్ల సుగంధం రెడ్డి వారి బృందం( స్టేట్ ట్రీ కాస్ సి ఎం ఆర్ సెట్ హైదరాబాద్ ) చీకోడ్ పాఠశాలకు రు 1.10 000 వేల విలువ గల కంప్యూటర్స్ పాఠశాలకు స్టేట్ కాజ్ సెట్ బృందం కరెడ్ల మల్లారెడ్డి ప్రోద్బలంతో అందజేశారు ఈ సందర్భంగా చీకోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు, పంచాయతీ పాలక వర్గం కంప్యూటర్లను అందించిన , స్టేట్ ట్రీ కాస్ సిఎంఆర్ సెట్ సభ్యులకు పాఠశాల సిబ్బంది. పంచాయతీ పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలన్నారుఈ సందర్భంగా మిత్ర బృందం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానం అందించాలనే సదుద్దేశంతో ఈ కంప్యూటర్లను అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానంలో రాణించాలని వారు ఆకాంక్షించారుఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అస రంజిత్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డీ, బీజేపీ అసంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కొప్పు రమేష్, డి వై ఎఎఫ్ గాంతుల మహేష్, వార్డు సభ్యులు గున్నాల వెంకటస్వామి గౌడ్, అమ్మ ఆదర్శ కమిటీ చేర్మెన్ లు గ్రామస్తులు,నాయకులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో
# చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి...

- **83వ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరం న్యూస్)

పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా హృదయ నేత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి అని, వారిని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు రాంరెడ్డి 83వ జయంతి సందర్భంగా లింగాల క్రాస్ రోడ్ లోని రాం రెడ్డి వెంకట రెడ్డి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది రాజకీయ నాయకులు ఈ ప్రాంతంలో కీర్తిశేషులు అయినప్పటికీ వారి పేరు మాత్రం కొంతకాలం మాత్రమే తలుచుకుంటున్నామని, కానీ రాంరెడ్డి అంటే ఒక



బ్రాండ్ లాగా ఎవరికి ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న మహనీయుడు మన రాంరెడ్డి వెంకటరెడ్డి అని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవాలంటే పదిమందికి ఉపయోగపడే మంచి పని చేయాల్సి ఉంటుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పదవిని అనుభవించి కూడా సామాన్యమైన జీవితం గడిపిన వ్యక్తి, నిస్వార్థ రాజకీయంతో ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోయినా వారిని ఆదర్శంగా తీసుకుని యువత బాధ్యతతో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి రామనాథం, రాయల లక్ష్మయ్య, గ్రామ సర్పంచులు జి రెడ్యా జి భాషా, ఉప సర్పంచులు మేకల మల్లికార్జునరావు కొమ్మినేని శ్రీనివాసరావు, యడ్లపల్లి బాబు, ఆర్. కోటేశ్వరరావు, సుమన్ కోటి, అంబడిపూడి సత్యం, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య పాటిబండ్ల ప్రసాద్ , బాదావత్ నాగరాజు, ఐతన బోయిన విట్టల్ రావు, ఉప్పుగండ్ల భద్ర రావు, దుద్దుకూరు నాగేశ్వరరావు పోట్ల శ్రీకాంత్, ఏపూరి మల్లయ్య సింగం వెంకన్న మాజీ ఎంపీపీ రాందాస్, బానోతులాల, పుచ్చకాయల అప్పారావు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు, రాంరెడ్డి వెంకట రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం..

- **ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్**
- **ఖమ్మం బ్రాంచ్ వారి సర్వసభ్య సమావేశంలో వక్తలు ..**




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరం న్యూస్)

ఖమ్మం: ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం అని ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ కస్టమర్ల సమావేశంలో బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సభ్యుల సమావేశం ఖమ్మం కావేరి హోటల్ సమావేశ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు , మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందు సొసైటీ వ్యవస్థాపకులు స్వర్గీయ వాసిరెడ్డి హనుమంతరావు చిత్రపటానికి పూలదండలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన వ్యాపార ప్రగతి, విజయాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి సభ్యులకు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ సొసైటీ ద్వారా త్వరలో ప్రవేశపెట్టబోయే నూతన పథకాలు, సేవల గురించి సభ్యులకు అవగాహన కల్పించారు.సభ్యులు అడిగిన సందేహాలకు చైర్మన్ ఎండీ వెంటనే సమాధానాలు ఇచ్చి పూర్తి వివరణ అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పురపాలక పెద్దలు, రిలేషన్‌షిప్ మేనేజర్ జి. సాయిబాబు, బ్రాంచ్ మేనేజర్ కె. సైదేశ్వరరావు, సిబ్బంది కె. రాజేష్, టి. వరప్రసాద్, రామ్ గోపాల్, ఎం. మహేష్, ఎం. లక్ష్మణరావు, పి. దయామణి, జి. మేరీ శ్రీ పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి..

- **వైరా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ,**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 వైరా (అక్షరం న్యూస్)



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ ధ్యేయంగా పాలన సాగిస్తున్నదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. మన మున్సిపాలిటీని మరింత సుందరంగా సకల సౌకర్యాలతో విరాజిల్లాలంటే ప్రజల సహకారం అవసరమన్నారు, ప్రజా ప్రభుత్వంలో ప్రస్తుతం మీరు కట్టే ప్రతి పైసా అత్యంత పారదర్శకంగా మన మున్సిపాలిటీ పార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం, మీరు కట్టే హౌస్ టాక్స్ ఇతర పన్నులతోనే పారిశుద్ధ విప్లవం నిరంతరం డ్రైనేజీల క్లీనింగ్ తడి పొడి చెత్త సేకరణ తాగునీటి సరఫరా స్ట్రీట్ లైట్స్ ఇతర ఇతర కార్యక్రమాలకు మీరు చెల్లించే పనులే ఆధారం, పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలనిఆమె కోరారు.

## మృతురాలి దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 వైరా ( అక్షరం న్యూస్)

వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన బూర్గు బాయమ్మ దహన సంస్కారాల కోసం ఆ గ్రామానికి చెందిన మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందజేసింది. శుక్రవారం మృతురాలి బంధువులకు మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య చేతుల మీదగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లికొండ వీరభద్రరావు, మాజీ ఉప సర్పంచ్ వీరపనేని చెన్నకేశవరావు, వార్డు మెంబర్ బూర్గు నందిని, మేడా సంపత్, వీరపనేని తిరుపతయ్య, ఈలప్రోలు వేణు, ఏసు కృపా, బూర్గు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల వ్యర్థాలు, వరి కొయ్యలను కాల్చవద్దు..

- **వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన..**




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని రామానుజవరం క్లస్టర్, పినపాక రైతు వేదికలో " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఇన్‌చార్జి శాస్త్రవేత్తలైన డా" బి. జాంబుమ్మ మరియు డా" ఆర్. శ్రీనివాసరావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి డా" ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, భూసారాన్ని పెంచుకోవాలని, అవసరం మేరకే రసాయనాలను వాడాలని, సేంద్రియ వ్యవసాయం చేసుకోవాలని, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ నీటి ఆదా చర్యలను చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పంట మార్పిడి పద్ధతులను అనుసరించి అధిక ఆదాయాన్ని పొందాలని మరియు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగు చేయాలని వరి కొయ్యలు మరియు మొక్క జొన్న పంట అవశేషాలు ని తగలబెట్టకుండా భూమిలో కలియదున్నుకోవాలని రైతులు వరి కొయ్యలను కాల్చడం వలన కలిగే నష్టాలను రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డా" బి. జాంబుమ్మ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు యాంత్రీకరణ వైపు వెళ్లాలని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడులను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి. శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు ఎస్‌కే. జాన్ పాషా , మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ , వ్యవసాయ విస్తరణాధికారి జి. శివకుమార్ మరియు ఎరువ గోపాలరావు, ఆళ్ళ శ్రీను, అమరం రాము, నర్వనేని శ్రీనివాసరావు పాల్గొని రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమం రైతుల విశేష స్పందన మధ్య ఘనంగా ముగిసాయి..

# రానున్న ఎన్నికల్లోవైరా లో గెలిచేది బి ఆర్ ఎస్ పార్టీనే...

- వైరా నియోజకవర్గ బిఆర్ ఎస్ సభ్యత్వ నమోదు ఇన్చార్జి గుండాల కృష్ణ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరం న్యూస్)

రానున్న ఎన్నికల్లో వైరా నియోజకవర్గం లో గెలిచేది బిఆర్ ఎస్ పార్టీ నే నని ఆపార్టీ వైరా నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్చార్జి గుండాల కృష్ణ అన్నారు.

పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జి గా నియమితులైన గుండాల కృష్ణ ను వైరా మాజీ ఎం ఎల్ ఏ బానోత్ మదన్ లాల్ కుమార్తె మనీషా లక్ష్మి శుక్రవారం వైరా నియోజక వర్గ బి ఆర్ ఎస్ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గం లో అందరూ సమన్వయంతో పనిచేస్తూ ముందుకు సాగాలన్నారు. దీనికోసం తాను కృషి చేస్తూ సభ్యత్వ నమోదులో వైరాను అగ్రగామిగా నిలిపేందుకు కృషీ చేస్తానన్నారు. దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసిగి పోయారని రానున్నది బిఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను, పథకాలను కూడా కొనసాగించలేక చతికిల బడుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ వైఫల్యాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు లో పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలారి కిరణ్ కుమార్, సువర్ణ కంటి సిరియాల, మల్లెంపాటి మాధవ రావు, పొట్ల పల్లి వెంకన్న, బానోత్ సైదులు, తేజావత్ రమేష్, తేజావత్ కిరణ్ , దారగాని శ్రీను, దారగాని రామనాథం, పుప్పాల నరసింహారావు, పుప్పాల వెంకటేశ్వర్లు, జడ మల్లేశ్, జడ కళ్యాణ్, రైలు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం రేవంత్, మంత్రి వివేక్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 22/అక్షరం న్యూస్ -:

తెలంగాణలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచినందుకు మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు , అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ హాజరై మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడే కుటుంబం కాకా వెంకటస్వామి. గారి కుటుంబం అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులతో చర్చించి, ఒప్పించి కార్మికుల పక్షాన వేతనాలు పెంచిన ఘనత రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికే దక్కుతుందన్నారు. అని తెలియజేశారు...అలాగే వేతనాలు పెంచిన సందర్భంగా రాష్ట్రంలోని ఒక కోటి పదకొండు లక్షల కార్మికుల కుటుంబం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారికి , ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు అని కొనియాడారు.. దానికి నిదర్శనంగా మందమర్రి పట్టణ మున్సిపాలిటీ కార్మికులు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు . రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని మరొకసారి అధికారంలోకి తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి, మందమర్రి పట్టణ మున్సిపాలిటీ ఇంచార్జ్ గోపతి భానేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, పుల్లూరి లక్ష్మణ్, కార్యదర్శి ఆకారం రమేష్, సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, మంకు రమేష్, ఎర్ర రాజు, ఎండీ సుకూర్, ముడారపు శేఖర్ చిప్పకుర్తి శశిధర్ లు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు..
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ముందంజ..
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరం న్యూస్)

ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.

శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఐకేపి వీఓఏ సంయుక్త రాష్ట్ర కమిటీ జేఏసి ఆధ్వర్యంలో శాంతియుత నిరవధిక సమ్మె..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 వైరా (అక్షరం న్యూస్)

వైరా లో తెలంగాణ రాష్ట్ర ఐకేపీ విఓయే రాష్ట్ర కమిటీ జేఏసీ పిలుపుమేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వైరా మండలం ఆధ్వర్యంలో శాంతి యుత నిరవధిక సమ్మె చేస్తున్నట్లుసెర్ప్ వైరా మండలం శాఖ నిర్వాహకులు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పలు డిమాండ్లను రాష్ట్ర కమిటీకి తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు . విఓవోల కనీస వేతనం 20000వేల కు పెంచాలని సర్ప్ ఉద్యోగాలుగా పరిగణించి హెచ్ఆర్ పాలసీమ చేయాలని అర్హులైన వివో ఏలకు సీసీగా పదోన్నతి కల్పించాలని సామాజిక ఆరోగ్య బీమా సౌకర్యం ట్యాబ్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ 58 ని సవరించాలని పలు డిమాండ్ లతో నిర్వహిస్తున్నట్లువారు తెలిపారు. ఇప్పటికైనా దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న మా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సమస్యల హక్కులను డిమాండ్లను సానుకూలంగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి శైలజప్రభావతి నిర్మల మమతా తేజ ప్రభావతి సంజు రమాదేవి రాధామణి మల్లీశ్వరి విజయలక్ష్మి స్రవంతి మరియు గద్దె నీరజ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- సమీక్ష సమావేశంలో మందమర్రి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ.




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 22/ అక్షరం న్యూస్ -:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం జీ.ఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియా పరిధిలోని ఉన్నతాధికారులతో ఆయన ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ వేడుకలను నిర్వహించాలన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి అధికారులు, ఉద్యోగులు మరియు సింగరేణి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఎస్.ఓ.టూ. జి.ఎం జి.ఎల్. ప్రసాద్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డిప్యూటీ సీ.ఎం.ఓ డాక్టర్ మధుకుమార్, సీనియర్ పర్సనల్ మేనేజర్ సత్యనారాయణ మరియు మందమర్రి ఏరియాకు చెందిన అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించండి ..

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు..
- బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి..
- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై రాజకీయ
- పార్టీల ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరం న్యూస్)

ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్‌పోర్ట్, విద్యార్హత , కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని అన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించు కోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేశాలకు కలెక్టర్ వివరంగా నివృత్తి చేశారు. రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే22/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పీహెచ్ సి మత్త మాల్ వైద్యాధికారి డాక్టర్ శరత్ ఆధ్వర్యంలో32 మంది గర్భిణిస్త్రీలకు శుక్రవారంవైద్య పరీక్షలను నిర్వహించారు. బిపి, హెచ్ పి, ఆర్ బి ఎస్ టెస్ట్ లు చేసి అ వసరం ఉన్నవారికి క్యాల్షియం,ఐరన్, ఫోలి క్యాసిడ్ మెడిసిన్ లను అందజేశారు. ప్రతి నెల, మూడో నెల, 5వ నెలలో ఆరోగ్య పరీ క్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూ చించారు.రక్తం తక్కువగా ఉన్నవారికి ఐర న్ టాబ్లెట్స్ డబల్ డోర్స్ వేసుకోవాలని అ దేవిధంగా ఆకుకూరలు,కూరగాయలు, పం డ్లు, క్యారెట్, బీట్రూట్, పల్లిపట్టీలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ కుమార్ తో పాటు సూపర్వైజర్ రాజేశ్వరి, ఏఎన్ఎం లలిత,ఇందిర, స్వ రూప, సుధా,ఆశ వర్కర్లు ప్రమీల,లావణ్య, సంధ్యా, జయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## డేటా సేకరణలో ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యం వహించరాదు

● ఆర్ డి ఓ : ఆర్ ప్రభాకర్



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ మే 22/అక్షరం న్యూస్: ఎన్యుమరేటర్లు డేటాసేకరణలో నిర్లక్ష్యం వహించరాదని ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ఆర్ ప్రభాకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్డీ వో కార్యాలయంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా హౌస్ హోల్డ్ లిస్టిం గ్ బుక్ లెట్ లలో గుర్తించిన లోపాల గురిం చి వివరించారు.సమాచారం కచ్చితంగా నమోదు అయ్యేలా చూసేందుకు డేటాను క్షు ణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.వ్యక్తి గత సమాచారాన్ని గోప్యంగాఉంచాలని వారి అనుమతి తీసుకున్న తర్వాతే డేటాను సేకరించాలని అన్నారు.డేటా సేకరణలో ఎ లాంటి పక్షపాతం లేకుండా వాస్తవాలను మాత్రమే రికార్డ్ చేసి, ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఎంపీడీవో తాహీర బేగం సిబ్బంది పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న ఎల్లారెడ్డి మైనారిటీ గురుకుల విద్యార్థి



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ మే 22/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మై నారిటీ గురుకుల పాఠశాల విద్యార్థి సయ్య ద్ అనస్ ప్రభుత్వ సలహాదారుడు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలె క్టర్ ఆశిష్ సాంగ్వాన్ ల చేతుల మీదుగా శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో అవా ర్డును అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. ఇటీవల వి డుదలైన పదవ తరగతి పరీక్షలో సయ్యద్ అనస్ 599 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గానిలిచి, జిల్లా స్థాయిలో 3వ ర్యాంకును సాధించాడు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్ సి మొహమ్మద్ అబ్దుల్ బషీర్,ఎస్ఎల్ సి బాల్రాజ్, పాఠశాల ప్రిన్సిపల్ మొహమ్మ ద్ షరీఫ్, ఉపాధ్యాయురాలు ఫరహానా బేగం తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాసియా మదర్సా వద్ద నూతన షాపిం గ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే23/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అబ్బాసియా అరబిక్ మదర్సా ఆవరణలో నూత న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తన చేతు ల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అబ్బాసియా మదర్సా కమిటీ తర ఫున మునిసిపల్ చైర్మన్ తో పాటు మునిసిపల్ కౌన్సిలర్లు,నూతన మున్సిపల్ కో ఆప్ష న్ మెంబర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ నిర్మాణానికి ముని సిపల్ తరఫున త్వరితగతిన అనుమతి లభించేలా సహకరించాలని మదర్సా కమిటీ అధ్యక్షుడు ఇజాజ్ అహ్మద్ మస్రూర్ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసి పల్ కౌన్సిలర్ లు గాదె తిరుపతి, సయ్యద్ గఫార్, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ మొ హమ్మద్ అబ్దుల్ వహీద్, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రఫీక్, వసీం, నాయబ్ ఖాజీ ఖా జా కుతుబుద్దీన్ సాబీర్ గుల్నని, మాజీ ఎంపీటీసీ షేక్ సకావత్ అలీ, సయ్యద్ ఖలీలు ల్లా ఖాద్రి, ముకర్రం అలీ, సయ్యద్ మీర్, మోహిత్ సిద్ధికి, డాక్టర్ జలీల్,ముబీన్, ము నీర్, గౌస్ అలీ తదితరులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 22 / అక్షరం న్యూస్ – :

తుర్కపల్లి మండలంలో తహసీల్దార్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఐనాల చైతన్య మహేందర్ రెడ్డిఅక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది . లారీలు రోజు రోజు ఎక్కువ సంఖ్యలో వస్తే మా ధాన్యం త్వరగా మిల్లుకు పోతాయని రైతులు వేడుకొగా వారికి లారీలు త్వరగా రోజు రోజు వచ్చేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పి అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు హామీ ఇవ్వటం జరిగింది.అలాగే సందర్శించిన ఐ కే పీ. మరియు పి.ఏ.సి.ఎస్ సెంటర్ల లో రికార్డులను పరిశీలించి రైతులకు సరైన మౌలిక వసతులు కల్పించి వారికీ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఇంచార్జిలకు తెలియజేయడం జరిగింది. సందర్శించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముల్కలపల్లి , పల్లెపహాడ్, మాదాపూర్ ,చిన్న లక్ష్మాపూర్ ,తుర్కపల్లి పి.ఏ.సి.ఎస్ కేంద్రాలను సందర్శించారు...

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ పెరిగిన ధరలకు నిరసనగా సైకిల్ యాత్ర చేపట్టిన ఎమ్మెల్యే బిర్లా.



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 22 : అక్షరం న్యూస్ – : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం నుండి మోటకొండూరు మండలం వరకు పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో నిరసన తెలుపుతూ సైకిల్ యాత్ర చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మోటకొండూరు మండలంలో ఉన్న ప్రధాన అంశాలు, సమస్యల పరిష్కారం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు...మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మూటకొండూర్ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం


- బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలి.
- క్షేత్రస్థాయిలో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి.
- డీలర్ల సంక్షేమానికి, హక్కుల సాధనకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాం.
- ప్రభుత్వానికి, లబ్ధిదారులకు మధ్య వారధులుగా నిలవాలి.
- సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.
- రేషన్ డీలర్ల జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/ మే 22 / అక్షరం న్యూస్ –: రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సమావేశం శుక్రవారం పట్టణంలోని మార్వాడి సత్రంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేషన్ డీలర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్ల పాత్ర కీలకమైనదని, నిరుపేదలకు సక్రమంగా రేషన్ అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డీలర్లు ఎదుర్కొంటున్న ప్రతి న్యాయమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. విధుల్లో ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆయన డీలర్లకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధన్ రాజ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొమ్మేటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపూర్ పాపన్న కోటలో స్వచ్ఛత కార్యక్రమం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 22: ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చారిత్రక వారసత్వ సంపదగా పేరుగాంచిన మండలంలోని ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోట లోపలి భాగంలోని పరిసరాలను పరిశుభ్రం చేయడానికి అధికారులతో పాటు ప్రజలు శుక్రవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసలు, సర్పంచ్ శాగ కవిత, పంచాయతీ కార్యదర్శి ఇల్లెందుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బిమోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో పాత నేరస్తులపై స్పెషల్ డ్రైవ్‌బి



రంగారెడ్డి :శంకర్పల్లి :మే 22: అక్షరం న్యూస్ :

మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పోలీసులు పాత నేరస్తులు, రౌడీషీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వారి కదలికలపై ఆరా తీసి, వేలిముద్రలు, ఫోటోలు అప్‌డేట్ చేశారు. నేరాల నియంత్రణ కోసమే ఈ స్పెషల్ డ్రైవ్ అని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోకిల ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రొద్దుటూరులోని 3వ వార్డులో సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మిస్తున్న అనిత రమేష్.

●నటల అనిత రమేష్ తో కలిసి భూమి పూజ చేసిన సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా.



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 22: అక్షరం న్యూస్ –: శుక్రవారం పొద్దుటూరులోని 3వ వార్డులో ఆ వార్డు మెంబర్ నట్టల అనితరమేష్ ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణా కార్యక్రమం నిర్వహించగా, గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా, వార్డు మేంబర్లతో కలిసి భూమి పూజ చేశారు. 3వ వార్డులో ఏ సమస్య ఉన్న తన వంతు సహకారం అందిస్తూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అనిత రమేష్ అన్నారు. వార్డులో మౌలిక వస్తువుల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఇందుకు అందరి సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, ఎంకెపల్లి మాధవ్, బేగారి సింహం రాజు, కవేలి తిరుపతి రెడ్డి, కోటే ప్రశాంత్,గ్రామ పెద్దలు పట్నం మోహన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లారెడ్డి,కటికే శ్రీనివాస్, పులకండ్ల గోపాల్ రెడ్డి, కొలను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను,రైస్ మిల్లులను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి/ కరీంనగర్, మే 22 (అక్షరం న్యూస్ )

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మండలం లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి అధికారులతో వడ్ల కొనుగోలు ను వేగవంతం చేయాలని రైతుల సమస్యలను అర్థం చేసుకొని త్వరితగతిన పనులు జరిగేల చూడాలని తెలిపి అనంతరం మండలం లోని రైస్ మిల్లులను విజిట్ చేసి రైస్ మిలర్ల యాజమాన్యం, సిబ్బంది తో మాట్లాడి దిగుమతి అవుతున్న వడ్ల బస్తాలను లారీలలో తొందరగా అన్లోడ్ చేయించి రైతులకు సహకరించాలని,రైతులను ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమం లో రైతులు,మిల్లర్ల యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ ఎదుట హంగామా

●చేసిన పలువురుపై కేసులు నమోదు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 /వైరా ( అక్షరం న్యూస్)

ఖమ్మం వైరా ప్రధాన రహదారులు ఈరోజు సాయంత్రం అందాజు నాలుగున్నర గంటల సమయంలో మద్యం మత్తులో గలాటా సృష్టించి ప్రజాభద్రతకు శాంతి భంగం కలిగించిన వైరా పట్నం హనుమాన్ బజార్ కి చెందినటువంటి నంద్యాల రవి దేవుళ్ళ శీను మరియదాసు బండారు వంశీ వరుస కళ్యాణ్ బండి ఉపేందర్ దేవర నాగరాజు తోపాటు మరికొందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు వైరా పట్టణ ఎస్ఐ పీ రామారావు ఓ ప్రకటనలో తెలిపారు.

# నిమ్స్‌లో ఉచిత వైద్యం.. సీఎం సహాయనిధితో ఆర్థిక చేయూత







### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ.

భద్రాద్రి కొత్తగూడెం/ అశ్వారావుపేట / మే 22 / అక్షరం న్యూస్ –: అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో నియోజకవర్గానికి చెందిన అనారోగ్య బాధితుల నుంచి స్వీకరించిన ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఆయన అందజేశారు.ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిమ్స్ ఆసుపత్రిలో విలువైన వైద్య సేవలు ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# నిలువని హామీలు.. సమ్మెబాటలో వివోఏలు

- 26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్.
- స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక.



భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట/ మే 22 / అక్షరం న్యూస్ – : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఐకేపీ వివోఏలు మండిపడ్డారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పట్టించుకోకపోవడం బాధాకరమని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రేవతి, కృష్ణకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. అశ్వారావుపేట పట్టణంలోని పాత ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఐకేపీ వివోఏల ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నప్పటికీ తమకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత, సరైన వేతనాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

### కనీస వేతనం అమలు చేయాలి...

వివోఏలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని, ఎస్ఈఆర్‌పీ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మహిళలు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పదోన్నతులు కల్పించడంతో పాటు తమ సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్పందించకుంటే ఆందోళన తీవ్రం...

ఆరోగ్య భీమా, ట్యాబ్‌లు, నెట్ సౌకర్యం కల్పించాలని, జీవో 58లో మార్పులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలపై వెంటనే స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, సుజాత, మంగ, భవాని, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల్లో కొత్త ఆశ నింపిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 22/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాన్ని 16 వేల నుంచి 20వేల వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికుల్లో కొత్త ఆశలను నింపిందని ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. ఐఎన్టీయూసీ నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం రోజున వారు మాట్లాడుతూ ఈ నిర్ణయం జూన్ 1 2026 నుంచి అమలులోకి రానున్నడంతో రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు, కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ డాక్టర్ బి జనక్ ప్రసాద్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించారని రాష్ట్ర ఉప సంఘం చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి ల సహకారంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు, గత పది సంవత్సరాలుగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎండి రజాక్ తెలిపారు, పెరుగుతున్న నిత్యవసర ధరలు జీవన వ్యయాల నేపథ్యంలో ఈ వేతన పెంపు కార్మిక కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు, ముఖ్యంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రంగాల్లో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులకు ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరంగా మారనుందని తెలిపారు కార్మిక కుటుంబాల విద్యా వైద్యం గృహ నిర్వాహణ వంటి అవసరాలను తీర్చుకోవడంలో ఈ పెంపు కీలకంగా దోహదపడుతుందని తెలిపారు. కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించడంతోపాటు వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ఈ నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు, కార్మికుల సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరి బోర్డ్ చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ లకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు చిన్ని, సకినాల సమ్మయ్య,ఎం కొమురయ్య, పోశం శ్రీనివాస్, డి.శంకర్ బాబు, కె. నటరాజ్, జల్లి కిరణ్ ,భానుకమల్, రాజశేఖర్, సూర్యనారాయణ, శ్రీనివాస్ , మేకల మహేష్,నరేష్, చెంద్రశేకర్ , సంజయ్ నాయకులు కార్యకర్తలు మిత్రుడు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 22/అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలోని బి 1 క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, ఎర్ర రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాకం సంతోష్, ఉపాధ్యక్షులు ఎండీ జమీల్, రాచర్ల గణేష్, సోషల్ మీడియా ఇంఛార్జ్ ముడారపు శేఖర్, ఎండి ఇసాక్, పానుగంటి లక్ష్మణ్, మెండె భాస్కర్, యూత్ నాయకులు మాయ తిరుపతి, రాయబారపు కిరణ్, ఎండి జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి రుణపడి ఉంటాం

- ఎస్.అండ్.పి. సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్.





మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 22/ అక్షరం న్యూస్ –:

మందమర్రి ఎస్.అండ్.పి.సి ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ లు గత మూడు నెలలుగా విధులు లేకపోవడంతో ఆందోళన పడుతున్న సెక్యూరిటీ గార్లకు తిరిగి ఉద్యోగాలకి తీసుకునేందుకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి 213 మంది కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డ్స్ ను కాంట్రాక్టర్ కాలపరి మితి ముగిసిందని తొలగించారు. యాజమాన్యం ప్రైవేట్ గాడ్స్ తొలగించడంతో వారి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. దాదాపు మూడు నెలలుగా వివిధ రూపాలలో ఉద్యమాలు చేస్తూ ముందుకు సాగిన ప్రైవేటు గార్డులకు ఎట్టకేలకు ఊరట లభించింది. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తమ సమస్యలు తీసుక వెళ్లగా హైదరాబాద్ సచివాలయంలోకి సెక్యూరిటీ గార్డ్స్ పిలిపించి తమ సమస్యను సింగరేణి సి అండ్ సి ఎం డి బుద్ధా ప్రకాష్ తో మాట్లాడారు. ఏట్టకేలకు ప్రైవేట్ గా సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకునేందుకు రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసిందని వారు ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, జావీద్, ఈసక్, ఎస్.అండ్.పి.సి ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాల పెంపులో జనక్ ప్రసాద్ కీలక పాత్ర

మంచిర్యాల జిల్లా/మందమర్రి/ మే 22/ అక్షరం న్యూస్ –:

రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కృషి వల్లే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు సాధ్యమైందని మందమర్రి ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, నరేందర్ మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను జనక్ ప్రసాద్ పలుమార్లు కలిసి కార్మికుల సమస్యలు, వారి ఆర్థిక ఇబ్బందులను వివరించారని చెప్పారు. కార్మికుల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. దీంతో రాష్ట్రంలోని సుమారు కోటి 13 లక్షల మంది కార్మికులను సెమీ స్కిల్డ్, హై స్కిల్డ్, నాన్ స్కిల్డ్, స్కిల్డ్ అనే నాలుగు విభాగాలుగా వర్గీకరించి వేతనాలను పెంచే నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.12 వేల వేతనం పొందుతున్న వారికి రూ.16 వేల వరకు, రూ.15 వేల వేతనం పొందుతున్న వారికి రూ.20 వేల వరకు పెంపు కలిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ విధంగా నాలుగు నుంచి ఐదు వేల రూపాయల వరకు వేతనాలు పెరిగేలా చేయడంలో జనక్ ప్రసాద్ చేసిన కృషి అభినందనీయమని నాయకులు కొనియాడారు. కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపర్తి శ్రీనివాస్, సదయ్య, తిరుపతి, కృష్ణమోహన్, రాజేందర్, రాజ్ కుమార్, వంశీ, హరీష్, తిరుపతి, దిలీప్ లు పాల్గొన్నారు.



## గబ్బెటలో అగ్ని ప్రమాదానికి ఆహుతి అయిన వరి పంట



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 22: మండలంలోని గబ్బెట గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలోవరి గడ్డి కుప్పలతో పాటు వరి ధాన్యం. వరి పంట అగ్నికి ఆహుతి అయ్యాయి. మెదట్లో ప్రమాదవశాత్తు గడ్డి వాముకు మంటలు అంటుకొని వేగంగా వ్యాపించి చుట్టు పక్కల పొలాల్లో ఉన్న గడ్డి కట్టలు, ధాన్యం కుప్పలు, కోయని వరి పంట దగ్ధమ య్యాయి. కోతి సోమయ్యకు చెందిన వ్యవసాయ బోరు మోటారు, గంగసాని అరవింద్ రెడ్డికి చెందిన వరి ధాన్యం కుప్పలతో పాటు పలువురి గడ్డి కట్టలు, కోయని వరి పంటలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో తాళ్లపల్లి రాజు, కొడిశాల పరుశరాములు, అశోకు, రంగు నర్సయ్య, తాళ్లపల్లి రమేష్ తో పాటు పలువురు రైతులు నష్టపోయారని స్థానికులు తెలిపారు. అగ్ని ప్రమాదంతో ఎంత నష్టం వాటిల్లిందన్న పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పంట పొలాల్లో ఉన్న వ్యర్థాలను రైతులు కాల్చుతున్న క్రమంలో ఎండ వేడిమితో పాటు వడగాల్పులకు మంటలు వ్యాపించడంతోనే అగ్ని ప్రమాదం సంభవించి ఉం డవచ్చున్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంట వ్యర్థాలను కాల్చి అగ్ని ప్రమాదాలకు కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కూటికంటిఉపేంద్ర అనిల్ ప్రభుత్వాన్ని కోరారు

## కాంగ్రెస్ పార్టీపట్టణ ఉపాధ్యక్షుడిగా బండి శంకర్ గౌడ్




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 22/ అక్షరం న్యూస్ -5:

మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా 21వ వార్డుకి చెందిన బండి శంకర్ గౌడ్ నీ నియమించినట్లు మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి తెలివారు. గత 20 సంవత్సరాల రాజకీయ అనుభవం గల బండి శంకర్ గౌడ్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట్ స్వామి పట్టణ పనులు కమిటీలో చోటు కల్పించినందుకు మంత్రి వెంకటస్వామికి పెద్దప పార్లమెంటు సభ్యులు గడ్డ వంశీకృష్ణకు డిసిసి ప్రెసిడెంట్ పిన్నింటి రఘునాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. వెనువెంటనే అట్టి సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బండి శంకర్ గౌడ్ నీ గుర్తించి ఈ యొక్క పదవిని ఇయ్యటం పట్ల బండి శంకర్ గౌడ్ ఆనందంగా వ్యక్తం చేయడం జరిగింది. నా కష్టాన్ని గుర్తించి నన్ను ఆదరించిన దైవ సమానుడు మంత్రివర్యులు వివేక్ వెంకట్ స్వామికీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణకి ,డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డికి రుణపడి ఉంటానని తెఅన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణి చేసిన రామన్నగూడెం సర్పంచ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 22: మండలంలోని రామన్నగూడెంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు సర్పంచ్ వాకిటి అలివేలు శుక్రవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు, మూడు రోజుల నుంచి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, ఉదయం పూటనే పనులు ప్రారంభించి ఎండ తీవ్రత పెరిగే లోపు ముగించుకోవాలని సూచించారు

## మజీద్ పునర్ నిర్మాణానికి గుంట శ్రీశైలం ఆర్థిక సహాయం



మంచిర్యాల జిల్లా మందమర్రి మే 22 అక్షరం న్యూస్ -:

మందమర్రి పట్టణంలో అంగడిబజార్ 21 వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న పిరీల మసీదు (ఆశిర్ ఖానా) కొరకు పీరీల మసీదు పెద్దమనిషి ఎండీ జమీల్ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మంచిర్యాల జిల్లా కుర్మ సంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం పీరీల మసీదు నిర్మాణ ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు అందజేశారు. ఈకార్యక్రమంలో అంకం రాజ్ కుమార్, చేగొండ శంకరయ్య, కత్తి రమేష్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసేందుకే ప్రగతి ప్రణాళిక





- అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి.
- మెరుగైన సేవల కోసం ప్రతి శాఖ సమర్థవంతంగా పనిచేయాలి.
- గ్రామస్థాయి సమస్యల పరిష్కారమే 99 రోజుల కార్యాచరణ లక్ష్యం.
- సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యక్రమాలు కీలకం.
- జూన్ 12న ముగింపు ఉత్సవాలను పండుగలా నిర్వహించాలి.

**•కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**

భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం / మే 22 / అక్షరం న్యూస్ -: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. దీనివల్ల వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. తొలుత వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సిపిఐ పక్ష కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.



# రైతుల కోసం సచివాలయం వద్ద టీఆర్ఎస్ ధర్నా కవిత సహా నేతల అరెస్ట్

- ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ఆవేదన.. ప్రభుత్వంపై టీఆర్ఎస్ ఆగ్రహం.
- రైతులు, మహిళలను లాగేస్తూ పోలీసులు ఓవరాక్షన్ చేశారంటూ నీరుడు సర్వేష్ మండిపాటు.



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 22: అక్షరం న్యూస్ - రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం, జొన్నలు, పొద్దు తిరుగుడు పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం రైతుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ సచివాలయం వద్ద టీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన రైతులు, మహిళలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి వేచి చూస్తూ ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు బాధాకరమని అన్నారు. రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అనవసరంగా తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై స్పందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతులకు న్యాయం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి రావాలని కోరుతూ సచివాలయం ఎదుట ధర్నాకు దిగినట్లు తెలిపారు. ధర్నా కొనసాగుతుండగా పోలీసులు రంగంలోకి దిగి టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితతో పాటు పలువురు నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. రైతులు, మహిళలు అని కూడా చూడకుండా వారిని లాగేస్తూ అరెస్ట్ చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా ప్రదేశంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, టీఆర్ఎస్ నాయకులు పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలపై పోరాడుతున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ నేత నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వెంటనే కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. మహిళలను, రైతులను పోలీసులు అమానుషంగా లాగడం ఓవరాక్షన్‌కు నిదర్శనమని మండిపడ్డారు. రైతులకు న్యాయం జరిగే వరకు టీఆర్ఎస్ పోరాటం ఆగదని, రైతుల పక్షాన ఎప్పటికీ నిలబడతామని స్పష్టం చేశారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని మెయిన్ రచౌరస్తాలోని మాల సంఘం రామగుండం,అధ్యక్షుడు మాలెం మధు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి మరియు సలహాదారులు పిట్టల వెంకటి పూలమాలలు వేయగా ముఖ్య అతిథులుగా ఎస్ కుమార్ గాంధీ గిరి గాంధీ మరియు మాదాసి రామ్మూర్తి,మర్రి ఐలయ్య గార్లు నివాళులర్పించడం జరిగింది. అనంతరం వక్తలు మాలెం మధు, సీనియర్ జర్నలిస్ట్ మాదాసి రామ్మూర్తి మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ 1888 మే 22వ తేదీన జన్మించారు. వారు జంతు బలి మరియు మూఢనమ్మకాలను వదిలేయాలని పోరాటం చేసిన మొట్టమొదటి వ్యక్తి. అంతేకాకుండా అగ్రకులాల వారు దళితులను పంచములు ,బేకరీ ,మాతంగి, అని తదితరుల మాటలతో పిలుస్తూ కించపరుస్తూ సమాజం నుండి దూరంగా నెట్టివేశారు. అలాంటి తరుణంలో దళితుల పక్షాన నిలబడి వారికి విద్యను నేర్పించి వారికోసం 34పాఠశాలను ఆ రోజుల్లో నెలకొల్పినటువంటి వ్యక్తి. అనంతరం స్తోమత లేక అప్పుడున్నటువంటి నిజాం ప్రభువుకు తెలుగు మీడియం లోకి మార్చి మరియు వృత్తి నైపుణ్యం నేర్పించాలని కండిషన్తో 2500 మంది పైచిలుకు విద్యార్థులను వారికి అప్పజెప్పినటువంటి వ్యక్తి. అంతేకాకుండా జోగిని,దేవదాసి ,వెట్టి చాకిరి, ని తీసివేయాలని పోరాటం చేసినటువంటి వ్యక్తి. హైదరాబాద్ మహానగరంలో ఆది హిందూ భవన్ అనే



పేరుతో ఇప్పటికీ అది కొనసాగుతుందని తెలిపారు. అందరికంటే మొట్టమొదటి రాజైనటువంటి చంద్రగుప్తుడు ఒక దళితుడు. మరియు సింధు ప్రవాహ ప్రాంతంలో ఉన్నటువంటి ఇందులో హిందువులం కాబట్టి దళితులే అసలైన పాలకులు కాబట్టి ఆది హిందువులు అని అనాలి. అని ఆది హిందూ ఉద్యమం ముందుండి నడిపించినటు వంటి వ్యక్తి . మేము దళితులం కాదు, పంచములను కాదు, అని పోరాటం చేసినటువంటి వ్యక్తి. మరియు రెడ్డి అనే పదము ఆ రోజుల్లో రేడు అనే పదం నుంచి వచ్చిందని , రేడు అనగా పాలకులు అని ,అందుకే ఆయన పేరు మాదరి బాగయ్యను మార్చి భాగ్యరెడ్డి పెట్టుకున్నారని మరియు అతని విద్యాలయంలో చదువుకున్నటువంటి అతడి ఆకర్షితుడైనటువంటి ఇతర కులాలకు చెందిన వ్యక్తులు ఆయనకు వర్మ అనే బిరుదును ప్రకటింప ప్రకటించడం జరిగింది. అందుకే ఆయన పేరు భాగ్యరెడ్డి వర్మ అని అంటారు అని వారు తెలిపారు.: ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ విలేకరులు ఎస్ కుమార్,గాంధీ గిరి గాంధీ ,మాదాసి రామ్మూర్తి, మాలెం మధు,పోలాటి శ్రీనివాస్ రామస్వామి,పిట్టల వెంకటి, నంది నరేష్ ,కొండా సురేష్, యుగేందర్ ,ఎరుకల అమరేష్ ,బొబ్బిలి సతీష్అందువలన లింగయ్య, నంది నాగేష్ గుమ్మడి పెద్దలు,కంటే పెద్దలు దాసరి, రమేష్,తదితరులు పాల్గొన్నారు

# అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్ దాసరి మనోహర్ రెడ్డి

- మీడియా సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 22/ అక్షరం న్యూస్

పెద్దపల్లి నియోజకవర్గంలో అక్రమ దందాలకు కేరఫ్ అడ్రెస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం ఆర్కే గార్డెన్స్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. అబద్ధాలు, అవాస్తవాలతో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రెస్ మీట్లో మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మిల్లర్స్ తో కుమ్మక్కై తరుగు పేరుతో ధాన్యం కటింగ్ చేసి రైతులను దోచుకున్నది దాసరి మనోహర్ రెడ్డి. ఇసుక కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు తీసుకొని అక్రమ దందాకు తెర లేపింది దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఉచితంగా ఇచ్చే మట్టిని అక్రమ మట్టి వ్యాపారులతో కుమ్మక్కై మట్టి దందాకు తెరలేపింది దాసరి అన్నారు. 10 సంవత్సరాల పాలనలో పెద్దపల్లి సహజ వనరులు దోచుకున్న ఘనత ఆయనకే దక్కుతుంది ఇలా అక్రమాలకు కేరఫ్ అడ్రెస్ అయ్యిన మాజీ ఎమ్మెల్యే ప్రజా నాయకుడు మా విజ్జన్న పై నోటికి ఎంత వస్తే అంతా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పన్నపేటలో రైతులు చెప్పులు లేకుండా పరిగెత్తించింది వాస్తవం కాదా అని అదే విషయం విజయరమణరావు అంటే, ప్రెస్ మీట్లో రైతులను పట్టుకొని లుచ్చాగాళ్ళు అంటావా. అని మండిపడ్డారు మీకు రైతులంటే అంతా చులకన అని రైతులకు బేషేరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆగగడుగున రైతులు అడ్డుకుంటారని హెచ్చరించారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా విధ్వంసం చేసి, వనరులను కొల్లగొట్టిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణ రావు చేస్తున్న అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే అబద్ధాల పార్టీ అని, ఓటమి భయంతో రెండున్నరేళ్లు నిద్ర పోయిన మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజల్లో ఉనికి చాటుకోవడానికి కల్లిబొల్లి కబుర్లు చెబుతూ ప్రెస్ మీట్లు పెట్టడం హేయమైన చర్య అని మండిపడ్డారు. గత పదేళ్ల దాసరి పాలనలో జరిగిన అవినీతిని తాము ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తూ, గ్రామ గ్రామాన గుడుల్లో ప్రమాణం చేయడం కాదని, ధైర్యముంటే పెద్దపల్లి నడిబొడ్డున ఉన్న ముత్యాల పోచమ్మ ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని బహిరంగ సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వనరుల దోపిడీని తాము పేపర్ రూపంలో నిరూపిస్తామని, ఒకవేళ నిరూపించకపోతే కాంగ్రెస్ శ్రేణులమంతా ముక్కు భూమికి రాసి క్షమాపణ చెబుతామని, దీనికి ఏ తేదీన వస్తావో తేల్చుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన అక్రమాలను ఎండగడుతూ, ఆనాడు నియోజకవర్గంలో ఇసుక కావాలన్నా రూ. 3,000 నుండి రూ. 4,000 వసూలు చేసి పేదలను ఇబ్బంది పెట్టారని, లారీలతో హైదరాబాద్‌కు అక్రమంగా తరలించి దొరికిపోయిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేదని ఆరోపించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదలకు ఉచితంగా ఇసుక, మట్టి సరఫరా అవుతుంటే చూసి ఓర్వలేకనే ఈ విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. అలాగే గత హయాంలో సుల్తానాబాద్ నుండి పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాలతో పాటు కనీసం పోస్ట్‌మార్టం గది లేకుండా తరలించేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారి చొరవతో మళ్లీ పోస్ట్‌మార్టం గదిని నిర్మించి, రెవెన్యూ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశారు. నియోజకవర్గంలో కేవలం 30 శాతం కొనుగోళ్లు జరిగాయన్న ప్రతిపక్షాల విమర్శలను కొట్టిపారేస్తూ, ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిందని, కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కల్లాల వద్ద ఉండి రైతులకు అండగా నిలిచారని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న విజయరమణ రావు గారి నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు నూగిళ్ళ మల్లయ్య , బిరుదు రాధాకృష్ణ, బిరుదు కృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు కూర మల్లారెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, మాజీ ఎంపిపి గొపగాని సారయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, గంజానవేణి సదయ్య, రామిడి తిరుపతి రెడ్డి, గాజుల రాయమల్లు, దుగ్యాల సంతోష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, ధాన్యకు దామోదర్ రావు, చిలుక సతీష్, మంతని నర్సింగ్, అరుకూరి సంతోష్, అర్షణపల్లి వెంకటేష్ రావు, ఆలా సుమన్ రెడ్డి, రెడ్డి రజని కాంత్,ముడుసు సమ్మిరెడ్డి, జడల రాజు, పూదరి మహేందర్,దొడ్డుపల్లి జగదీష్,పురెళ్ల సుధాకర్, అన్నీడి భాస్కర్ రెడ్డి, పాగల శ్రీకాంత్, సుధామల్ల ఆమరీష్,మోలుగురి కామల్, ఎండి.నదీమ్, ఆదిల్ ఖాన్ యపా, సూత్రం పరమేష్, పన్నాల రాములు నర్ల కుమార్, వంశీ రావు, అమ్మరిశెట్టి రాకేష్, ఈర్ల శకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం ఈజీ..ధాన్యం అమ్మడం కష్టం



హైదరాబాద్,మే22 తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు,తరలింపు ప్రహసనంగా మారింది. కల్లాల్లో రైతుల దీనస్థితి టీవీల్లో కనిపిస్తున్నా, పత్రికల్లో వార్తలుగా వస్తున్నా..ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న పాలకులకు సామన్య రైతుల వేదన కనిపించడం లేదు. ఎవరు పాలనలో ఉన్నా ఇదే దుస్థితి ఉంది. తమ హయాంలో గొప్పగా చేశామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ హాయంలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. లేదా ఏ పంటను కొంటారో చెప్పి అవే పంటలను పండించేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కెసిఆర్ హయాంలో వరేస్తే ఉరే అంటూ చెప్పిన మాటలను అప్పుడే మర్చిపోతే ఎలా. దీనికి కెటిఆర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప గ్రామాలకు వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోళ్లు చేయించే పాత్రను ప్రతిపక్షం తీసుకోవడం లేదు. ఇకపోతే ఇప్పుడేమో మంత్రులు చెప్పేదొకటి గ్రామాల్లో కనిపిస్తున్నదొకటి. వర్షాకాలం దగ్గర పడడంతో పాటు, అకాల వర్షాలతోనూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల కల్లాల్లో ధన్యం తడిసి కొట్టుకుపోయింది. రోజులతరబడి కొనుగోలు కేంద్రాల్లో రాత్రనక పగలనకా గోస పడుతున్నా.. అధికారులు కనికరిస్తలేరని అన్నదాతలు ఆవేదన చెందుతున్న తీరును ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ దేశంలో రైతులంటే అందిరికీ చులకనగా మారింది. ధాన్యం సేకరణపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేయడం లేదు. వేసిన ధాన్యం లారీలకు ఎక్కడం లేదు. లారీలకు ఎక్కేవరకు రైతులే కాపలాగా ఉండాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే రోజుల తరబడి వేచి చూసేలా చేయడం పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పక్కా ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్తితికి కారణం. ఇకపోతే తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతున్నరు. మరోవైపు తాలు, తడిసిందన్న కారణాలతో రకరకాల కొర్రీలు పెడుతూ నిలుపు దోపిడీ చేస్తున్న తీరు ఏ గ్రామం వెళ్ళినా కనిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో యంత్రాల కోసం గొడవలు, సీరియల్ నంబర్, వంతుల పేరిట నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పండిన ధాన్యం రోడ్డుపైన ఆరబెట్టేందుకు ఉదయం రోడ్డుపై నేర్పుకోవాలి, సాయంత్రం టార్పాలిన్ కప్పి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు తడుస్తున్న వడ్లు మొలకెత్తుతుంది. కొనేటప్పుడు ఏం పరిస్థితి ఉంటుందోననే భయం పట్టుకున్నది. తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్య ఉంది. ఇలాంటి కష్టాల వల్ల సన్నకారు రైతుల నడ్డి విరుగుతోంది. ఎప్పుడు కొనుగోలు చేస్తారోనన్న ఎదురుచూపులకే రోజులు గడిచిపోతున్నాయి. ఎప్పుడు వానొస్తదో తెలియక భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా లారీలు రావడం లేదని ధాన్యం తరలించడం లేదు. చాలాచోట్ల కడుపు మండిన రైతులు రోడ్డెక్కుతున్నరు. తెచ్చిన ధాన్యం కాంటా వేసి, లారీల్లో తరలించే ఏర్పాట్లు చేస్తే ఈ దుస్థితి రాదు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒకటి,రెండు రోజుల్లో అన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలి. లారీలు, హమాలీల కొరత కారణంగా రవాణాలో జాప్యం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు.

ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను పాలకపక్ష నేతలు పరామర్శించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఎండలో ఆరబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకం వేసిన గన్నీ బస్తాలు ఉండటం లేదు. లారీలు సకాలంలో రావడం లేదు. దీంతో ధాన్యం మిల్లులకు తరలించే వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. లారీల సమస్య తీవ్రంగా ఉన్నదని, అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అడుగడుగునా రవాణా కష్టాలు నిత్యం ఎదురవుతున్నాయి. హమాలీలు అందుబాటులో లేకపోవడంతో పాటుగా లారీల కొరత వేధిస్తుండటంతో కల్లాల్లో ధాన్యం నిలిచి పోతుంది. రోజుల తరబడి వేచి చూస్తే కానీ ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. దొడ్డు ధాన్యాన్ని దించుకునేందుకు రైస్ మిల్లర్లు తీవ్రంగా సతాయిస్తున్నారు. నాలుగైదు కిలోలు తరుగు పేరిట దోచేస్తున్నారు. లేదంటే లారీల్లోని ధాన్యం సంచులు దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. లారీల యజమానులు సైతం సంచికి రూ. 4వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లకు తోడుగా పీఏసీఎస్ సెంటర్లలో సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటం తో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయాల్సి వస్తోంది. ఎక్కడ చూసినా గన్నీ సంచులు లేవని, లారీలు వస్తలేవని మక్కలు కాంటా వేస్తలేరని రైతులు వాపోతున్నారు. కాంటా పెట్టాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. గన్నీ సంచులు లేవు మీరే కొనుక్కోవాలని అంటున్నారు. రైతులకు ఇది జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించాలి. కలెక్టర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదని పరిస్థితులు చెబుతున్నాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది పాలకుల చిత్తశుద్దిపై ఆధారపడి ఉంది.

# క్రీడలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష.
- జై యుగం కప్ క్రికెట్ టోర్నీ విజేత 34వ వార్డు..రన్నరప్ 14వ వార్డు జట్టు.




పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 22/ అక్షరం న్యూస్ –:

యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలిస్తూ,నియోజకవర్గ వ్యాప్తంగా జ్యోతిబా పూలే–అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతుంది. బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్ పెద్దపల్లి మండలంలోని మదర్ థెరిస్సా కళాశాల మైదానంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది.మండల స్థాయి ఫైనల్ మ్యాచ్‌లో 34 మరియు 14 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మైదానమంతా క్రీడాకారుల కేరింతలు, అభిమానుల కోలాహలంతో సందడిగా మారింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో 34వ వార్డు జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి, విన్నర్స్ షీల్డ్‌తో పాటు రూ.10వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది. రన్నరప్‌గా నిలిచిన 14వ వార్డు జట్టు షీల్డ్ మరియు రూ.5వేల నగదును గెలుచుకుంది. ఈ వేడుకకు జిల్లా బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని కలుపుతూ గత నెల రోజులుగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఆదమ్ (బాబీ), శ్రవణ్, అసెంబ్లీ సమన్వయకర్తలు అబ్దుల్ మాలిక్, ఎం.శేఖర్, 20వ వార్డు కౌన్సిలర్ రాజేష్, సభ్యులు రాహుల్, హరీష్, ప్రదీప్, ఎ.రాజేందర్, శ్రవణ్, సాగర్, ఫిరోజ్, రెహమాన్, రిజ్వాన్, క్రీడా కారులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ధాన్యం కాలిపోయిన సంఘటన బాధాకరం..
- రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుంది..
- ప్రభుత్వ విప్, చింతకుంట విజయరమణరావు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 22/ అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్ లో గురువారం రోజున ప్రమాదవశాత్తు ధాన్యం మరియు కొంత పంట పొలం దగ్ధమైన సందర్భంగా నష్టపోయిన తోట రామకృష్ణ, తోట రాకేష్ రైతుల వరి ధాన్యం కుప్పలను మరియు ఘటన స్థలాన్ని పరిశీలించి తన వంతు బాధితులకు కొంత నగదు సహాయం అందించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్లో రైతు సోదరులైన తోట రాకేష్ గారి కొంత వరి ధాన్యం మరియు రామకృష్ణ రైతుది కొంత పంట పొలం దగ్గం అవడం బాధాకరం అని ఆ ఇద్దరి రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వరి ధాన్యం కాలిపోయిన రైతు సోదరులు అధైర్య పడవద్దని నష్టపరిహారం సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం మరియు మేము తీసుకుంటున్నామని గుర్తు చేశారు. గాంధీనగర్ లో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారికి తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు

- ఎస్సై నరేష్ యాదవ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 22:

రైతులు తమ పంట అవశేషాలను ఎట్టిపరిస్థితుల్లో కాల్చవద్దని ఎస్సై దూదిమెట్ల నరేష్ సూచించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రైతులు యంత్రాలతో పంటలను కోసిన తర్వాత వరి ఇతర పంటల కొయ్యలను కాల్చడం వల్ల భూసారం కోల్పోవడంతో పాటు పశువులకు కావాల్సిన పశు గ్రాసం తగ్గుతుందన్నారు. పైగా మంటలు వ్యాప్తి చెంది పక్కన ఉన్న గ్రామాలకు వ్యాప్తి చెందడం, ఆస్థి, జన నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పర్యావరణానికి కూడా ముప్పు ఏర్ప డుతుందన్నారు. వీటితో పాటు భూమిలో పోషక విలువలు తగ్గిపోయి పంట దిగుబడులు పడిపో తాయన్నారు తెలిపారు, పంట వ్యర్థాలను కాల్చి ఏదైనా ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై చట్టపర్య చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## మక్కరైతుల బొక్కబోర్లా

- కొనుగోళ్లు లేక నానా తంటాలు

నిజామాబాద్, మే22 నిజామాబాద్, కామా రెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరగాల్సిన కొనుగోళు ముందుకు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల పక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో నెలల తరబడి పంట ఉత్పత్తులతో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్క రైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది. కొనుగోళ్ల విషయంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు. ప్రస్తుతం 653 చోట్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. 86 చోట్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3లక్షల 14వేల 589 మెట్రిక్ టన్నులు సేకరించారు. 42వేల 225 మంది రైతుల నుంచి రూ.751.55 కోట్లు చెల్లింపులు పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించారు. అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 329 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. 67 చోట్ల కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు జరగక రైతులు కల్లాలవద్దనే పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల ధాన్యం తూకం వేసి మూడు రోజులైనా, లారీలు వస్తలేవని సంచులు తీసుకుని పోవడం లేదు. తూకం వేసిన బస్తాలు ఎండల్లోనే ఎండిపోతున్నాయి. డ్రైవర్లకు రూ.2 ఇస్తేనే లారీలు వస్తాయని చెబితే దానికీ ఒప్పుకున్న రైతులు అందుకు కూడా సరే అంటున్నారు.. అయినా లారీలు వస్తలేవని అంటున్నారు.

## విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం

- తొలిసారిగా ఏర్పాటు చేసిన ఏపి ప్రభుత్వం
- లాంఛనంగా ప్రారంభించిన హోంమంత్రి అనిత

విశాఖపట్నం,మే22 విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షల వరకు బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోం మంత్రి అనిత ప్రోత్సాహంతో మొదటి విడతగా 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ.. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత.. హోంగార్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ది పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయపడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

## అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతం

చాందీపూర్,మే22 స్వల్పశ్రేణి లక్ష్యాలను ఛేదించే అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్‌లోనున్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక దళాల కమాండ్ (ఎస్‌ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ఈ క్షిపణ పరీక్ష జరిగింది. ఉపరితలం నుంచి ఉపరితలం పైకి దాడి చేసే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి పరీక్షను ఎస్‌ఎఫ్‌సీ విజయవంతంగా ప్రయోగించి నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షతో అన్ని కార్యాచరణ, సాంకేతిక పరిమితులను విజయవంతంగా ధ్రువీకరించినట్టు పేర్కొంది. గత ఏడాది జూలైలోనూ ఇదేతరహా పరీక్షను డీఆర్‌డీఓ విజయవంతంగా నిర్వహించింది. ఈ క్షిపణి 700 నుంచి 1,200 కిలోమీటర్ల లక్షాలను సునాయాసంగా ఛేదించగలదు. అణ్వాయుధాలను మోసుకెళ్లే శక్తివంతమైన క్షిపణిగా దీనిని డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది. కాగా, ఈనెల మే 8న అడ్వాన్స్ అగ్ని మిజైల్‌ను ఒడిస్సాలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఇండియా విజయవంతంగా పరీక్ష చేసింది. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టా÷-గ్గ÷టెడ్ రీ-ఎంట్రీ వెహికల్ సిస్టమ్ (ఎంఐఆర్‌వీ)తో ఈ క్షిపణి పరీక్ష నిర్వహించారు. వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న బహుళ లక్ష్యాలను ఈ క్షిపణి విజయవంతంగా ఛేదించింది. ఇండియాకు పెరుగుతున్న ముప్పు అవకాశాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను ఎంఐఆర్‌వీ చాటిచెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీఓను ప్రశంసించారు.

## సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన

**ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థుల దుర్మరణం**

రాజన్న సిరిసిల్ల,మే22 సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణం శాంతి నగర్‌కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్ (17), వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన అల్లం మణికంఠ (17 ), తన స్నేహితులతో కలిసి ఈతకోసం సిరిసిల్ల శివారులోని మానేరు వాగులోని నీటిగుంటలోకి దిగారు. ఈతరాకపోవడంతో మణికంఠ, హరి చరణ్ గౌడ్ నీట మునిగి గల్లంతయ్యారు. భయాందోళనతో తోటి స్నేహితులు కేకలు వేసి స్థానికులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మణికంఠ, హరిచరణ్ గౌడ్‌లో మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు బాలురు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించి ఓదార్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

# నిమ్స్ ఆసుపత్రిలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు అండగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





- పేదల వైద్యసేవల కోసం ప్రత్యేక
- చొరవ... రూ.2 లక్షల ఎల్.ఓ.సి మంజూరు
- రోగులను పరామర్శించి ధైర్యం చెప్పిన
- ఎమ్మెల్యే.. కుటుంబ సభ్యుల్లో నూతన ఆశలు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22( అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని మరోసారి చాటిచెప్పారు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే ఆయన, శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రముఖ వైద్యసంస్థ నిమ్స్ ఆసుపత్రి ను సందర్శించి అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన రోగులను పరామర్శించారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తీవ్ర అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వార్డులను సందర్శిస్తూ ..ప్రతి రోగి వద్దకు వెళ్లి మాట్లాడారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన అన్ని వైద్యసేవలు అందేలా చూడాలని ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని కోరారు.

### ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎప్పటికప్పుడు చొరవ చూపుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వంటి నగరాలకు చికిత్స కోసం వచ్చే పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా నలిగిపోతున్న సమయంలో ఎమ్మెల్యే సహాయం వారికి పెద్ద ఊరట..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలు డబ్బుల్లేక చికిత్సకు దూరం కావద్దు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి చేరేలా చూస్తాం. ప్రజల ఆరోగ్య రక్షణ నా బాధ్యత" అని పేర్కొన్నట్లు సమాచారం.అత్యవసర శస్త్రచికిత్స కోసం రూ.2 లక్షల ఎల్.ఓ.సిఈ పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన పసుపులేటి లవకుమార్ పరిస్థితిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా పరిశీలించారు. అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రూ.2 లక్షల విలువైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు.దీంతో చికిత్సకు సంబంధించిన ఆర్థిక భారం కొంతవరకు తగ్గడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. "సమయానికి ఎమ్మెల్యే స్పందించకపోతే చికిత్స ఎలా చేయించాలో అర్థం కాలేదు. మా కుటుంబానికి పెద్ద అండగా నిలిచారు" అంటూ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.

### రోగులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే..

నిమ్స్ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న దమ్మపేట మండలం గణేష్పాడు గ్రామానికి చెందిన బేతి వెంకటేశ్వరరావు ని ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన లకావత్ రామకృష్ణ ని, ములకలపల్లి మండలం నర్సాపురం గ్రామానికి చెందిన వాడే వెంకటేష్ ని ప్రత్యేకంగా కలుసుకుని వైద్యసేవల వివరాలు తెలుసుకున్నారు.

### రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే..

మీరు ధైర్యంగా ఉండండి. మీ చికిత్సకు కావాల్సిన సహాయం అందేలా చూస్తాం. ప్రజలకు అండగా నిలబడటం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత" అని భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్యే మాటలతో రోగులు, వారి కుటుంబ సభ్యుల్లో కొత్త నమ్మకం ఏర్పడింది.

### వైద్యులతో ప్రత్యేకంగా చర్చ

ఆసుపత్రి వైద్యులతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా సమావేశమై నియోజకవర్గ ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. పేద కుటుంబాలకు సంబంధించిన కేసులను ప్రత్యేక దృష్టితో చూడాలని, అవసరమైన పరీక్షలు, మందులు ఆలస్యం కాకుండా అందించాలని సూచించారు.

### ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు,

అత్యవసర వైద్య సహాయం, శస్త్రచికిత్సల విషయంలో సమన్వయం మరింత బలోపేతం కావాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైద్య సిబ్బందికి తెలిపారు.

### ప్రజల్లో ఎమ్మెల్యేపై మరింత విశ్వాసం

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వెంటనే స్పందించడం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకతగా ప్రజలు చెబుతున్నారు. రాజకీయ నాయకుడిగా కాకుండా కుటుంబ సభ్యుడిలా ఆదుకుంటున్నారని నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు.ఇటీవల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, వైద్య సహాయ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు మరింత చేరువవుతున్న ఎమ్మెల్యే , ఇప్పుడు నిమ్స్ ఆసుపత్రిలో రోగులను పరామర్శించడం ద్వారా మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

### సేవా దృక్పథంతో ముందుకు ఎమ్మెల్యే జారె..

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేరు తెచ్చుకుంటున్నారు. వైద్య సహాయం కోసం వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని పరిశీలిస్తూ అర్హులైన వారికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.


### ప్రజల ఆరోగ్య రక్షణ, అభివృద్ధి..

సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న

ఎమ్మెల్యే సేవలను నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు. నిమ్స్ ఆసుపత్రి పర్యటనతో మరోసారి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.



# వైరాలో ఘోర ప్రమాదం...తగలబడ్డ నర్సరీ





- బస్సు, లారీ ఢీ..
- పంట వ్యర్థాల దహనంతో ముంచెత్తిన పొగ..
- పలువురికి గాయాలు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 22 వైరా (అక్షరం న్యూస్)

పంట వ్యర్థాలను తగులబెట్టవద్దని అధికారులు నెత్తీనోరూ బాదుకుంటున్నా.. కొందరు రైతుల నిర్లక్ష్యం ఇతరుల ప్రాణాల మీదకు తెస్తోంది. పంట వ్యర్థాల దహనం కారణంగా దట్టమైన పొగ కమ్ముకుని, రహదారిపై వెళ్తున్న ఆర్టీసీ బస్సు, లారీ పరస్పరం ఢీకొన్న ఘోర ప్రమాదం వైరా మండలం పాలడుగు శివారులో చోటుచేసుకుంది.పాలడుగు గ్రామానికి సమీపంలోని పొలాల్లో మొక్కజొన్న పంట కోత అనంతరం మిగిలిన వ్యర్థాలకు కొందరు నిప్పంటించారు. ఎండ తీవ్రత, గాలుల తోడుకావడంతో మంటలు ఒక్కసారిగా ఉవ్వెత్తున లేచాయి. దీంతో కిలోమీటరు మేర రహదారిపై దట్టమైన పొగ కమ్ముకుంది. కంటిచూపు ఆనని (విజిబిలిటీ లోపం) రీతిలో పొగ పేరుకుపోవడంతో.. అదే సమయంలో ఆ మార్గంలో వస్తున్న ఆర్టీసీ బస్సు, లారీ ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి.ఈ ఘోర ప్రమాదంలో బస్సు, లారీ ముందరి భాగాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు డ్రైవర్, కండక్టర్‌తో పాటు పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, క్షతగాత్రులను బస్సులోంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి వైరా ఎస్సై పుష్పాల రామారావు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.





# ఉప్పల్‌లో సన్‌రైజర్స్ జయభేరి..

### క్వాలిఫయర్ 1లో ఆర్సీబీ, గుజరాత్..!

భారీ విజయంతో క్వాలిఫయర్ 1 ఆడాలనుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశలపై ఆర్సీబీ నీళ్లు చల్లింది. ఉప్పల్‌లో 256 పరుగులు ఛేదనలో ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమివ్వగా.. కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. సన్‌రైజర్స్ బౌలర్లు గొప్పగా రాణించినా ఆర్సీబీని 165లోపు కట్టడి చేయలేకపోయారు. దాంతో.. హైదరాబాద్ మూడో స్థానానికే పరిమితమైంది.

ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్‌కు బౌలర్లు భారీ స్కోర్ సమర్పించుకోగా.. ఆర్సీబీకి ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమిచ్చాడు. శివాంగ్ ఓవర్లో మూడు సిక్సర్లు, ఫోర్‌తో ఏకంగా 23 పరుగులు పిండుకున్నాడు. ప్రమాదకరంగా మారిన అయ్యర్‌ను మలింగ బోల్తా కొట్టించాడు. సిక్సర్‌కు యత్నించిన అయ్యర్ మిడాన్‌లో అభిషేక్ చేతికి చిక్కాడు. కాసేపటికే షకీబ్ ఓవర్లో కవర్స్‌లో ఆడిన విరాట్ కోహ్లీ(15) స్మరణ్ చేతికి చిక్కాడు. దాంతో. పవర్ ప్లేలో ఆర్సీబీ 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. కీలక వికెట్లు పడడంతో పడిక్కల్, పటిదార్ ఇన్నింగ్స్ నిర్మించాలనుకున్నారు.

కానీ, పడిక్కల్‌ను ఔట్ చేసి రెండో వికెట్ సాధించాడు మలింగ. ఆ తర్వాత కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) .. సన్‌రైజర్స్ క్వాలిఫయర్ 1 అవకాశాల్ని దెబ్బ తీయడమే లక్ష్యంగా ఆడాడు. పెద్ద షాట్లకు వెళ్లకుండావికెట్ కాపాడుకుంటూ స్ట్రయిక్ రొటేట్ చేశారు. పార్ట్ టైమ్ బౌలర్ హెడ్ ఓవర్లో పాటిదార్ పెద్ద షాట్ ఆడి బౌండరీ వద్ద చిక్కాడు. 55 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ జయభేరి మోగించింది.



### ఇషాన్, క్లాసెన్ దంచేయగా

క్వాలిఫయర్ 1 పై కన్నేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టాపార్డర్ విధ్వంసంతో కొండంత స్కోర్ కొట్టింది. ఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మ(56) మెరుపు ఆరంభాన్నివ్వగా.. ఇషాన్ కిషన్(79), క్లాసెన్(51) జోడీ తర్ధ శతకాలతో ఆర్సీబీ బౌలర్ల భరతం పట్టింది. వీరిద్దరూ శతక భాగస్వామ్యం నెలకొల్పగా.. డెత్ ఓవర్లలో నితీశ్ రెడ్డి(29 నాటౌట్) సిక్సర్లతో రెచ్చిపోగా హైదరాబాద్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

# బీహార్‌కు ఓ జట్టు ఉండాల్సిందే

### వేదాంత ఛైర్మన్ అనిల్ అగర్వాల్

పాట్నా,మే22 ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. బిహా ర్‌కు చెందిన ఈ 15 ఏళ్ల కుర్రాడు సంచలన ఆటతో ఆకట్టుకుం టున్నాడు. ఇలాంటి ఆటగాడు వచ్చిన బిహార్‌కూ ఓ ఐపీఎల్ జట్టు ఉండాలని బిలియనీర్ అనిల్ అగర్వాల్ వెల్లడించారు. భారత్‌లోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఒకటైన వేదాంతా గ్రూప్‌నకు ఆయన ఛైర్మన్. పట్నాలో 1954లో ఆయన జన్మించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది. బిహార్ నుంచి అద్భుతమైన క్రికెటర్లు వస్తున్నారని అందులో పేర్కొన్నారు. 'ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాదిరిగా బిహార్ కూడా అద్భుతమైన జట్టును కలిగి ఉండటానికి అర్హత ఉందని మీకు అనిపించడం లేదా? బిహార్ గడ్డ ఎంతో మంది నాణ్యమైన క్రికెటర్లను దేశానికి అందించింది. పట్నాలో జన్మించిన ఇషాన్ కిషన్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. సమస్తిపుర్ నుంచి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ అరంగేట్రంలోనే రికార్డులు సృష్టించాడు. సకిబ్ హుస్సేన్ (ఎస్ఆర్‌హెచ్) గోపాల్‌గంజ్‌లోని ఓ సాధారణ కుటుంబానికి చెందిన ప్లేయర్. ఇలాంటివన్నీ చూసినప్పుడు నాకు ఒకటే అనిపించేది. ఎందుకు క్రికెట్‌లో బిహార్‌కు గుర్తింపు రావడం లేదు? బిహార్ యువత ప్రతి రంగంలోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం. మన క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేలా చేయడం నా చిరకాల స్వప్నం. బిహార్ నుంచి వచ్చే జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలుస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది' అని అనిల్ అగర్వాల్ పోస్టు పెట్టారు. నాలుగేళ్ల కిందట రెండు ఫ్రాంచైజీలు అదనంగా వచ్చిన సంగతి తెలిసిందే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ అడుగు పెట్టాయి. ఇప్పటికే ఐపీఎల్ మార్కెట్ విలువ భారీగా ఉంది. దీంతో కొత్త ఫ్రాంచైజీలకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ఒకటి, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి ఒక ఫ్రాంచైజీకి అనుమతి ఇవ్వాలని పలువురు కోరారు. ఇప్పుడు బిహార్‌కు చెందిన బిలియనీర్ నేరుగా రంగంలోకి దిగడంతో ఐపీఎల్ మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఐపీఎల్‌లో 'ధోనీ స్కామ్'..




### అభిమానులను పిచ్చోళ్లను చేసిన సీఎస్కే..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఎంఎస్ ధోనీ (మీా ఐప్ట్రశీఅఱ) ఆటకోసం నిరీక్షించిన అభిమానులకు నిరాశే మిగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో ధోనీ ఆడుతాడనే ఆశ కూడా ఆవిరైంది. అయితే.. సీజన్ ఆసాంతం మహా భాయ్ ఫిట్‌నెస్‌పై, 'ఇదుగో వస్తుండు.. వచ్చే మ్యాచ్‌లో ఆడే అవకాశముంది' అని అభిమానులను మభ్యపెట్టిన సీఎస్కే యాజమాన్యంపై మాజీ ఆటగాడు క్రిష్ణమాచారి శ్రీకాంత్ మండిపడ్డాడు. పంతొమ్మిదో సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ధోనీ స్కామ్‌కు తెర తీసిందని ఆయన తీవ్రంగా విమర్శించాడు.లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఒక్కటంటే ఒక్క మ్యాచ్ ఆడలేదు. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ త్వరలోనే ఫిట్‌నెస్ సాధిస్తాడని, లీగ్ దశ చివర్లో ఆడుతాడని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్, కోచ్ చెప్పిన మాటలన్నీ అబద్ధాలని అభిమానులు గ్రహించారు. ఈ విషయంపై మాజీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ స్పందిస్తూ 'ధోనీ స్కామ్'కు సీఎస్కే తెర తీసిందని విమర్శించాడు. 'సీజన్ ఆరంభం నుంచి ధోనీ గురించి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు ప్రతిసారి అబద్ధాలు చెబుతూ వచ్చారు. మొదట కాలి గాయంతో ధోనీ బాధ పడుతున్నాడని, అతడు త్వరలోనే జట్టుతో కలవాలని కోరుకుంటున్నామని చెప్పారు. ధోనీ తర్వాతి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని చెపాక్‌లో చివరి మ్యాచ్ టాస్ సందర్భంగా గైక్వాడ్ తెలిపాడు. ఆ మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో ధోనీ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సీఎస్కే తమ ఎక్స్ ఖాతాలో పెట్టింది. దాంతో, తాలా కచ్చితంగా సన్‌రైజర్స్‌తో ఆడుతాడని అభిమానులు గంపెడు ఆశలతో మైదానానికి పోటెత్తారు. కానీ, మళ్లీ వారికి నిరాశే మిగిలింది' అని శ్రీకాంత్ యూట్యూబ్ ఛానెల్లో ఆగ్రహం వ్యక్తం చేశాడు.

### నిజాలు చెప్పాల్సింది

నిజానికి ధోనీని ఎవరూ మిస్ అవ్వడం లేదని పేర్కొన్న శ్రీకాం త్ దిగ్గజ ఆటగాడి గురించి సరైన సమాచారం ఇవ్వాల్సిన యాజమాన్యం అభిమానుల మనోభావా లతో ఆడుకుందని విమర్శించాడు. 'నిజం చెప్పాలంటే ధోనీని ఎవరూ మిస్ కావడం లేదు. ధోనీని ఆడించాలని ఎవరూ కోరడం లేదు. ఎందుకంటే ఐపీఎల్‌లో ధోనీ శకం ముగిసింది.

ఐపీఎల్ దిగ్గజ ఆటగాళ్లలో ధోనీ ఒకడు. గొప్ప కెప్టెన్ కూడా. కాబట్టి.. చెన్నై యాజమాన్యం అతడి గురించి నిజాలు చెప్పాల్సింది. కానీ, సీజన్ ఆసాంతం ఇదుగో వస్తున్నాడు అంటూ సీఎస్కే ఫ్రాంచైజీ కోట్లాది మంది అభిమానులను పిచ్చోళ్లను చేసింది' అని శ్రీకాంత్ అసహనంతో రగిలిపోయాడు.




# ఫిట్ నెస్ ఉన్నంత వరకు రోహిత్, కోహ్లీ ఆడాలి : కిరణ్ మోరే



హైదరాబాద్ : ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ ఫామ్, ఫిట్‌నెస్ నిలబెట్టుకున్నంత కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలని మాజీ భారత మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్ కిరణ్ మోర్ ఆకాంక్షించారు. వారిద్దరిని బలవంతంగా రిటైర్ చేయించే ఆలోచన సరైంది కాదన్నారు. పరుగులు చేస్తున్నంత కాలం వారిని కొనసాగిండచం ఉత్తమం అని పేర్కొన్నారు. గాజియాబాద్‌లో జరుగుతున్న 'బియాండ్ రీచ్ ప్రీమియర్ లీగ్' (దీ=ూ) ట్రయల్స్ సందర్భంగా కిరణ్ మోరే మీడియాతో మాట్లాడారు. రోకోకు ఇప్పటికి విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని గుర్తు చేశారు. వీరిద్దరూ కలసి ఆడటం చూడటానికి ఎంతో బాగుంటుందని చెప్పారు.

వీరి రిటైర్మెంట్ పై ఎలాంటి చర్చలు చేయొద్దని సూచించారు. సచిన్ పదవీ విరమణ చేసినప్పుడు నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఈ ఇద్దరూ ఆట నుండి వైదొలిగినప్పుడు కూడా,వారి లోటు తీవ్రంగా బాధిస్తుందన్నారు. ఆ సమయం వచ్చినప్పుడు రిటైర్మెంట్ నిర్ణయాన్ని తీసుకొనే సమర్థత వారికుందన్నారు. భవిష్యత్‌లో వైభవ్ సూర్యవంశీతో భారత్ గొప్ప కీర్తి లభిస్తుందన్నారు.

కాగా, 311 వన్డే మ్యాచ్‌లలోవిరాట్ 299 ఇన్నింగ్స్‌లలో 58.71 సగటుతో 14,797 పరుగులు సాధించాడు. ఇందులో 54 శతకాలు, 77 అర్ధశతకాలు ఉన్నాయి, అలాగే అతని అత్యధిక స్కోరు 183. గతేడాది13 వన్డేలలో 65.10 సగటుతో 651 పరుగులు సాధించి, మూడు శతకాలు, నాలుగు అర్ధశతకాలు నమోదు చేశాడు. 2026లో, అతను మూడు ఇన్నింగ్స్‌లలో 80.00 సగటుతో, 105కి పైగా స్ట్రైక్ రేట్‌తో 240 పరుగులు చేశాడు.

మరోవైపు ఐపీఎల్‌లో కోహ్లీ తన ఆటతీరును అద్భుతమైన స్థాయికి మెరుగుపరుచుకుంటూనే ఉన్నాడు. ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు చేరుకున్న =జదీ తరపున ఆడుతూ 13 ఇన్నింగ్స్‌లలో 54.20 సగటుతో మొత్తం 542 పరుగులు సాధించాడు. ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో పాటు తన కెరీర్‌లోనే అత్యధికమైన 164.74 స్ట్రైక్ రేట్‌ను నమోదు చేసి, 'ఆరెంజ్ క్యాప్' రేసులో కొనసాగుతున్నాడు. రోహిత్ 282 వన్డేలలో 274 ఇన్నింగ్స్‌లలో 48.84 సగటుతో మొత్తం 11,577 పరుగులు సాధించాడు. ఇందులో 33 శతకాలు, 61 అర్ధశతకాలు ఉన్నాయి. 264 అత్యధిక వ్యక్తిగత స్కోర్.

# ఐపిఎల్‌కు విజయ్ శంకర్ టాటా




ముంబై,మే22 టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, ఫ్యాన్స్, భారత క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు తెలిపాడు. కొత్త అవకాశాలను అందిపుచ్చు కోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'క్రికెటే నా జీవితం. పదేళ్ల వయసులో మొదలైన క్రికెట్ ప్రయాణం 25 ఏళ్ల తర్వాత ఈ స్థాయికి చేరింది. టీమిండియాలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తు న్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలోనే అత్యంత గర్వకారణమైన క్షణం' అని పేర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున విజయ్ శంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, మీడియం పేస్ బౌలింగ్‌తో జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఈ నిలకడైన ఆటతీరే అతడికి జాతీయ జట్టులో చోటు సంపాదించి పెట్టింది. 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శంకర్.. ఆ తర్వాత వన్డేల్లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ శంకర్ తన క్రికెట్ కెరీర్‌లో 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు.విజయ్ శంకర్ కెరీర్‌లో అత్యంత కీలకమైన ఘట్టం 2019 వన్డే ప్రపంచ కప్. అప్పట్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడును పక్కన పెట్టి మరీ సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపిక చేశారు. ఆ సమయంలో చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్.. అతడిని 'త్రీ డైమెన్షనల్' ప్లేయర్‌గా అభివర్ణించాడు. అప్పట్లో ఆ మాట క్రీడా వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది.

ఆ టోర్నీలో విజయ్ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వేసిన తొలి బంతికే వికెట్ తీసి రికార్డు సృష్టించాడు. అయితే ఆ తర్వాత కాలి వేలి గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత జాతీయ జట్టులోనూ చోటు కోల్పోయాడు. ఐపీఎల్‌లో విజయ్ శంకర్ చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ గెలవడంలో, తర్వాతి సీజన్‌లో రన్నరప్‌గా నిలవడంలో విజయ్ శంకర్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరిగా సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహించాడు. కాగా ఈ సీజన్‌లో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. దేశీయ క్రికెట్‌లో కూడా విజయ్ శంకర్ ప్రదర్శన ఆకట్టుకునేలా సాగింది. 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4,253 పరుగులు, 13 సెంచరీలు నమోదు చేయడంతో పాటు 43 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఏ, టీ20 ఫార్మాట్లలోనూ బ్యాట్, బంతితో తన ముద్ర వేశాడు. ఇప్పుడు అతని కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609